మంగళవారం 10, డిసెంబర్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

విశాఖ డెయిరీలో సభా సంఘం పరిశీలన

గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గోపీమూర్తి విజయం

# ఖరారైన రాజ్యసభ అభ్యర్థులు

తెదేపా నుంచి బీద, సానా; బీజేపీ నుంచి కృష్ణయ్య | జనసేన నాగబాబుకు కేబినెట్‌లో చోటు | సీఎం చంద్రబాబు ప్రకటన



[illegible]

కేబినెట్‌లో జనసేన ప్రధాన కార్యదర్శికి చోటు

[illegible]

## చంపేస్తాం..!



- డిప్యూటీ సీఎం పవన్‌కి బెదిరింపు ఫోన్ కాల్స్
- గంటల వ్యవధిలోనే నిందితుడి అరెస్ట్
- ఫోన్ నెంబర్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు
- విజయవాడ లబ్బీపేట వాసిగా గుర్తింపు
- అదే నెంబర్ నుంచి గతంలో హోంశాఖ మంత్రి అనితకూ బెదిరింపు కాల్స్

3

## విజయసాయి రెడ్డిని వదిలేది లేదు

- గత పాపాలు బయటపడుతున్నాయనే పిచ్చి ప్రేలాపనలు
- విజయవాడ పర్యటనలో అధికారులు తీరుపై విచారణ జరుగుతోంది
- తప్పు చేశారని తేలితే చర్యలు తప్పవు
- హోంశాఖ మంత్రి అనిత స్పష్టీకరణ



2

## రోడ్ల మరమ్మతులు మరింత వేగవంతం



- ఆర్ అండ్ బీ అధికారులకు మంత్రి జనార్దన్ రెడ్డి ఆదేశం
- పనుల పురోగతిపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- నిబంధనలు పాటించకపోతే చర్యలు
- జిల్లాల వారీగా ఆర్థికంగా నిర్దేశించుకోవాలని సూచన

[illegible]

రేషన్ బియ్యం మాఫియాపై ఉక్కుపాదం



3

## [illegible] -5

- [illegible]
- [illegible]
- [illegible]
- [illegible]

2

## మైనార్టీల ఆత్మ బంధువు సీఎం చంద్రబాబు

- [illegible]
- [illegible]

## రెవెన్యూ సదస్సులకు పోటెత్తుతున్న అర్జీలు

- 1,012 సదస్సులకు 62,868 మంది హాజరు
- [illegible] 19,403
- [illegible]

## వల్లభనేని వంశీ అనుచరుల అక్రమాలపై ఫిర్యాదు



- చర్యలు తీసుకోవాలని గన్నవరం వాసుల వినతి
- ఉద్యోగాల పేరుతో రూ.1.30 కోట్లకు టోకరా
- టీడీపీ అనుకూలురమని భూ కబ్జాకు వైసీపీ యత్నం
- [illegible] వైసీపీ నేతల బెదిరింపులు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల గోడు

6

## రేషన్ పంపిణీలో సంస్కరణలు అవసరం

- [illegible]
- 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్

5

## భూ సమస్యల పరిష్కారం 45 రోజుల్లో పరిష్కారం

- [illegible]

6

## చదువులను చట్టుబండలు చేసి.. ఇప్పుడు తప్పుడు ఆరోపణలా

- [illegible] మంత్రి [illegible]

4

# విజయసాయి రెడ్డిని వదిలేది లేదు

- గత పాపాలు బయటపడుతున్నాయనే పిచ్చి ప్రేలాపనలు
- విజయవాడ సబ్‌జైలు అధికారుల తీరుపై విచారణ జరుగుతోంది
- తప్పు చేశారని తేలితే చర్యలు తప్పవు
- హెూం మంత్రి అనిత స్పష్టీకరణ

విజయవాడ (చైతన్యరథం): అధికారులు విధులు మరిచి రాజకీయ పార్టీలకు తొత్తులుగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెూం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. విజయవాడలోని సబ్‌జైల్‌ను సోమవారం హెూం మంత్రి అనిత పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జైలులో పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి స్వయంగా వచ్చామని, మౌలిక వసతులపై ఆరా తీశామని తెలిపారు. జైలులో కొందరు అధికారుల తీరుపై వస్తున్న ఆరోపణల గురించి వివరాలు తెలుసుకున్నామని చెప్పారు. ఖైదీని ఖైదీలా..ముద్దాయిని ముద్దాయిలా చూడాలి. తప్పు చేసిన వారెవరినీ వదిలే ప్రసక్తే లేదు. కచ్చితంగా నిఘా ఉంటుంది.. చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జైలు అధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతోందని, రెండు రోజుల్లో నివేదిక వస్తుందని, త్వరలో చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో అధికారులను విపరీతంగా బెదిరించారని విమర్శించారు. కిందిస్థాయి నుంచిపై స్థాయి వరకు అందరినీ బెదిరింపులకు గురిచేశారన్నారని హెూం మంత్రి అనిత విమర్శించారు.



### తప్పు చేయకపోతే భయమెందుకు?

గతంలో అధికారంలో ఉండగా చేసిన తప్పులు బయటపడుతున్నాయని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయసాయి తన స్థాయి.. వయసును మరిచిపోయి నోటికొచ్చినట్లు చిల్లరగా మాట్లాడుతున్నారని.. ఇది మంచి పద్ధతి కాదని.. ఆయన విజ్ఞతకే వదిలివేస్తున్నామని అన్నారు. విజయసాయి ఎన్ని రకాలుగా సీఎం చంద్రబాబును తిట్టినా.. బురద జల్లినా.. పవన్ కల్యాణ్‌కు.. తమకు మధ్య చిచ్చుపెట్టాలని ప్రయత్నించినా.. ఏం చేసినా.. ఆయనను మాత్రం వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. విజయసాయి రెడ్డిపై తప్పకుండా కేసులు నమోదు చేస్తామన్నారు. విజయసాయి రెడ్డి ఎంతమంది వద్దకు వెళ్లి ఎన్ని రకాలుగా మాట్లాడినా, తన గురించి విమర్శలు చేసినా భయపడేదిలేదని స్పష్టం చేశారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ నేతలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, ప్రజల సొమ్ము దోచుకున్నారని, ఆస్తులు కొల్లగొట్టారని.. ఈ అంశాలపై విచారణ జరుగుతోందని అన్నారు. ఏ తప్పు చేయకపోతే విజయసాయి రెడ్డికి భయమెందుకు.. ధైర్యంగా ముందుకొచ్చి విచారణ చేసుకోమని చెప్పాలన్నారు. అవన్నీ వదిలేసి చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని అనిత మండిపడ్డారు. తాము చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని.. అవన్నీ వదిలేసి విషయాన్ని పక్కదారి పట్టించేలా మీడియా ముందు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇదే విధంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో ఈ 11 సీట్లు కూడా రావని హెూంమంత్రి అనిత జోస్యం చెప్పారు.

### రేషన్ మాఫియాపై విచారణ జరుగుతోంది

రేషన్ బియ్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. నిందితులను వదిలి పెట్టేదిలేదని, చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బోరుగడ్డ అనిల్‌కు పోలీస్ స్టేషన్‌లో రాచమర్యాదలపై ఓ మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. ఆ విషయం తమ దృష్టికి వచ్చిందని, విచారణ జరిపి అధికారులపై చర్యలు తీసుకున్నామని హెూంమంత్రి తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో చిచ్చు పెట్టేవిధంగా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆరోపణలపై సమాధానం చెప్పాలి తప్ప వ్యక్తిగత విమర్శలు చేయడం మంచిదికాదన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని విమర్శించారు. పార్టీలకు పోలీసులు తొత్తులుగా మారితే చర్యలు తప్పవని, పోలీసులు ప్రజలకు సేవలు అందించాలని.. పోలీసులు ఎక్కడైనా ఏకపక్షంగా వ్యవహరించారని తేలితే వారిపై చర్యలు తప్పవని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు.

# సాక్షి ఎడిటర్ వర్ధెల్లి మురళి అబద్ధాల కుతంత్రం -5

- ఏపీకి కేంద్రం పంపిన 5 లక్షల టన్నుల రేషన్ బియ్యం పేదలకు పంచలేదని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ పార్లమెంటులో చెప్పింది నిజం కాదా?
- కాకినాడలో 4 వేల ఎకరాలు రూ.12 కోట్లకు ఎవరైనా స్వచ్ఛందంగా ఇస్తారా?
- జగన్ పాలనలో ధాన్యం బకాయిలు మూడు నెలలకు చెల్లింపు
- చంద్రబాబు పాలనలో 48 గంటల్లోనే ధాన్యం బకాయిలు చెల్లింపు

చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయలేదని వర్ధెల్లి మురళి 8.12.2024 ఆదివారం సాక్షిలో వ్యాసం రాశారు. ఇది మొదటి అబద్ధం. మొదటి ఆరు నెలల్లో జగన్ పింఛన్లు రూ.250లు మాత్రమే పెంచగా, చంద్రబాబు ఒకేసారి రూ.1000 పెంచి 1వ తేదీనే ఇళ్ల వద్ద ఇస్తున్నారు. అలాగే 198 అన్న క్యాంటీన్లు పెట్టి పేదల ఆకలి తీరుస్తున్నారు. 50 లక్షల మందికి పైగా ఉచిత గ్యాస్ నమోదు చేసుకున్నారు. ధాన్యం కొన్న 48 గంటల్లోనే రైతు అకౌంట్‌లో నగదు జమ చేస్తున్నారు. రూ.861 కోట్లతో రోడ్ల గుంతలు పూడుస్తున్నారు. 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలు, 6100 పోలీసు ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నారు. ఆరు నెలల్లోనే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి పరిశ్రమలు స్థాపించబోతున్నారు. కేంద్రం నుండి అమరావతికి రూ.15 వేలకోట్లు, పోలవరానికి రూ.12 వేల కోట్లు సాధించారు. ఇలా ఆరు నెలల్లోనే 300కు పైగా పనులు చేసిన మంచి ప్రభుత్వం ఇది. జగన్ ప్రభుత్వం మొదటి ఆరు నెలల్లో రెండు హామీలే అమలు చేసిందిగాని నవరత్న హామీలన్నీ అమలు చేయలేదు. పైగా అన్న క్యాంటీన్లు, చంద్రన్న బీమా, నిరుద్యోగ భృతి, పండుగ కానుకలు, విదేశీ విద్యలాంటి చంద్రన్న పథకాలు నూటికిపైగా రద్దు చేసింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు జగన్ దారి మళ్లించాడు. హామీలు ఎగవేసింది జగనేగాని చంద్రబాబు కాదు.

"ఆరుగాలం కష్టపడి పండిచిన ధాన్యాన్ని రాసులు పోసుకున్న రైతుల కళ్లల్లో దైన్యాన్ని చూస్తున్నా"మని మురళి రాసింది రెండో అబద్ధం. మద్దతు ధర 75 కేజీల ఏ గ్రేడ్‌కు జగన్ పాలనలో రూ.1,652 ఇచ్చారు. కొన్న ధాన్యానికి నగదు చెల్లింపులకు మూడు నెలలకు పైగాపట్టేది. చంద్రబాబు పాలనలో మద్దతు ధర రూ.1,740లకు పెంచారు. కొన్న ధాన్యానికి 48 గంటల్లోనే నగదు చెల్లిస్తున్నారు. ఆనాడు టార్పాలిన్ ఇవ్వలేదు. దూరంగా ఉన్న మిల్లులకు ధాన్యాన్ని పంపేవారు. సరిపడా గోనె సంచులు ఇవ్వలేదు. వాహన రవాణా, హమాలీల ఖర్చులు పెంచారు. జగన్ పాలనలో మిల్లర్లు దళారుల ద్వారా రూ.10 వేలనుండి రూ.20 వేల వరకు అదనంగా వసూలు చేసుకునేవారు. టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసినా స్పందించేవారు కాదు. తేమ పేరుతో నెల్లూరులో క్వింటా ధాన్యంపై అదనంగా 20 కిలోలు తీసుకునేవారు. దగ్గరలో మిల్లులున్నా ఆర్బీకే సిబ్బంది దూరంగా వున్న మిల్లులకు కేటాయించేవారు. 2021-22 రబీ కొనుగోళ్లలో ఫేక్ అకౌంట్లు సృష్టించి రూ.150 కోట్లు దుర్వినియోగం చేశారని సివిల్ కార్పొరేషన్ ఎండీ వీరపాండ్యన్ ధృవీకరించారు. జులై 19, 2022న వీరపాండ్యన్ జిల్లా కలెక్టర్‌కు రాసిన లేఖలో ఆ సొమ్మును రికవరీ చేయాలని కోరారు. జగన్ పాలన మొదటి ఏడాది 2019-20 ఖరీఫ్‌లో 82 లక్షల ధాన్యం ఉత్పత్తి జరగగా, అది 2023-24 నాటికి 71 లక్షల టన్నులకు అంటే 11 టక్షల టన్నుల ఉత్పత్తి పడిపోయింది. ధాన్య సేకరణ 2019-20లో 47 లక్షల టన్నులు సేకరించగా, అది 2023-24కు 29 లక్షలు అంటే 18 లక్షల టన్నులకు కోత కోశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ప్రయత్నం చేశారు. జగన్ పాలనలో ఒక టన్నుపై రైతు రూ.6,000 నష్టపోయారు. జగన్ ఐదేళ్ల పాలనలో సుమారు 200 లక్షల టన్నుల ధాన్యం సేకరించగా, అందులో రూ.12 వేల కోట్లు వైసీపీ నేతలు, మిల్లర్లు దోపిడీ చేశారు. ప్రకృతి విపత్తు జరిగితే హెక్టారుకు కేవలం రూ.10 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఈ రకంగా దగా చేయబట్టే జగన్ పాలనలో రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలో 3వ స్థానానికి ఎగబాకింది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఏపీని దేశంలో మొదటిస్థానంలో పెట్టారు.

చంద్రబాబు పాలనలో ధాన్యం ఉత్పత్తి ఈ ఖరీఫ్‌లో తిరిగి 80 లక్షల టన్నులకు పెరుగుతుందని అంచనా. గత ఏడాది ఈ సమయానికి జగన్ ప్రభుత్వం 5 లక్షల టన్నుల ధాన్యం సేకరించగా, చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటికే 14 లక్షల టన్నులు సేకరించింది. 48 గంటల్లోనే రైతుల అకౌంట్లలో నగదు వేసింది. టార్పాలిన్స్, గోనె సంచులు, హమాలీలు, రవాణా చార్జీలు కూడా ప్రభుత్వం తిరిగి ఇస్తోంది. రైతుకు అందుబాటులో ఉన్న మిల్లులకు ధాన్యాన్ని సరఫరా చేస్తున్నారు. తేమ 20 శాతం ఉన్నా కొనుగోలు చేస్తున్నారు. చాలా చిన్న చిన్న సమస్యలు తప్ప రైతులు సంతోషంగా ఉన్నారు. ప్రకృతి విపత్తుల్లో హెక్టారుకు రూ.25 వేలు పెంచి ఇస్తున్నారు. ఆక్వాకు రూ.1.50లకే యూనిట్ విద్యుత్ ఇస్తున్నారు. మోటార్లకు మీటర్లు రద్దు చేశారు. అన్ని రిజర్వాయర్లు భర్తీ చేశారు. నేడు చంద్రన్న పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారు. వర్ధెల్లి మురళి రాసిందంతా అబద్ధం.

"సీజ్ ద షిప్పులో ఉన్న 640 టన్నుల బియ్యం విలువ దాదాపు రూ.2 కోట్లేన"ని అదో లెక్క కాదు అన్నట్టు వర్ధెల్లి మురళి కొండంత అవినీతిని గులకరాయిగా చూపుతూ.. మూడో అబద్ధం రాశారు. జగన్ ఐదేళ్ల పాలనలో రూ.42 వేల కోట్ల బియ్యం ఎగుమతులు జరిగాయి. అందులో రూ.7 వేల కోట్ల కుంభకోణం జరిగిందని టీడీపీ ఎన్నికలకు ముందే రుజువు చేసింది. లోక్‌సభ స్టార్ట్ క్వశ్చన్ 248, 3.8.2022లో కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ఇచ్చిన సమాధానం ప్రకారం కేంద్రం పంపిన రేషన్ బియ్యంలో 5,65,964 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పేదలకు పంచలేదు. ఈ 5 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా కేంద్రం పంపిన బియ్యాన్ని జగన్ రేషన్ బియ్యం మాఫియా ఏంచేసింది? ఇది కుంభకోణం కాదా? ఇలా జగన్ పాలనలో రూ.7 వేల కోట్ల కుంభకోణం జరిగింది. కాకినాడ పోర్టు నుండి 2018-19లో 18 లక్షల టన్నులు ఎగుమతి కాగా, జగన్ పాలనలో అది 2020-21లో 31 లక్షల టన్నులకు, 2021-22లో 48 లక్షల టన్నులకు ఎలా పెరిగింది? రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి ఈ కాలంలో తగ్గింది. మరి ఎగుమతులు ఎలా పెరిగాయి? ఇది కుంభకోణం కాదా?

"బెదిరింపులు ఎదురైవుంటే కేవీ రావు కేసు పెట్టలేనంతటి అర్భకుడని ఎవరు నమ్ముతారు" అని మురళి కుతంత్రపు లాజిక్ లేవనెత్తారు. ప్రశ్నించిన చిన్నాన్ననే గొడ్డలికి బలి పెట్టారు. కెవి రావు ఆనాడు ఎదురుతిరిగి కేసు పెట్టివుంటే ఆయన నేడు ప్రాణాలతో ఉండి ఉండేవాడా? కాకినాడలో 4 వేల ఎకరాలు రూ.12 కోట్లకు ఏ అమాయకుడైనా స్వచ్ఛందంగా ఇస్తాడా? గొంతుపై గన్ను పెట్టి రూ.6 వేల కోట్ల పోర్టు, సెజ్ భూముల్ని రూ.506 కోట్లకు కబ్జా చేశారు. సాధారణ చార్టెడ్ అకౌంటెంట్ అయిన విజయసాయిరెడ్డి నేడు వేల కోట్లకు ఎలా ఎగబాకారు? 2004లో రూ.2 కోట్ల ఆస్తులు చూపిన జగన్ నేడు లక్షల కోట్లకు ఎలా ఎగబాకారో మురళి సమాధానం చెప్పగలరా? అబద్ధాలు, బెదిరింపులతో ఎల్లకాలం రాజకీయాల్లో నిలబడలేరు. దోపిడీ, నేరాల తీరు మార్చుకొని నిర్మాణాత్మక రాజకీయాలు చేయకపోతే వైసీపీ భవిష్యత్ అంధకారమే.



- గురజాల మాల్యాద్రి,
ఛైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# చంపేస్తాం..!

- డిప్యూటీ సీఎం పవన్‌కి బెదిరింపు ఫోన్ కాల్స్
- గంటల వ్యవధిలోనే నిందితుడి అరెస్ట్
- ఫోన్ నెంబర్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు
- విజయవాడ లబ్బీపేట వాసిగా గుర్తింపు
- ఇదే నెంబర్ నుంచి గతంలో హెూం మంత్రి అనితకూ బెదిరింపు కాల్స్



అమరావతి (చైతన్యరథం): డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను చంపేస్తామని హెచ్చరిస్తూ ఆయన పేషీకి ఫోన్ చేసి బెదిరింపులకు దిగిన నిందితుడిని గంటల వ్యవధిలోనే పోలీసులు అరెస్ట్ చేశారు.

పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి అభ్యంతకర భాషలో హెచ్చరిస్తూ ఆయన పేషీకి ఆగంతకుడు ఫోన్ కాల్స్ చేసి, మెసేజ్‌లు పంపటం కలకలం రేపింది. దీంతో పేషీ సిబ్బంది బెదిరింపు కాల్స్ గురించి ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఘటనపై రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు బెదిరింపు ఫోన్ కాల్స్‌పై ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత కూడా ఆరా తీశారు. మెసేజ్‌లు, ఫోన్ కాల్స్ వివరాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే ఘటనపై చర్యలు తీసుకోవాలని, నిందితులను వెంటనే అరెస్టు చేయాలంటూ హెూంమంత్రి ఆదేశాలు జారీ చేశారు. దీని వెనక ఎవరు ఉన్నా వదిలిపెట్టేది లేదని ఆమె స్పష్టం చేశారు. హెూంమంత్రి ఆదేశాల మేరకు ఫోన్‌కాల్స్ ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై పోలీసులు దృష్టి సారించి దర్యాప్తు ప్రారంభించారు.

ఫోన్ నంబర్ ఆధారంగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సైబర్ క్రైమ్ పోలీసులు సెల్ ఫోన్ ట్రాక్ చేయగా విజయవాడలోని లబ్బీపేట నుంచి కాల్స్, మెసేజ్‌లు వచ్చినట్లు గుర్తించారు. అనంతరం స్థానిక పోలీసులను అప్రమత్తం చేశారు. అయితే విజయవాడ కృష్ణలంక పోలీసులు లబ్బీపేటకి వెళ్లే సరికే నిందితుడు ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించిన నిందితుడి కోసం గాలించిన పోలీసులు ఎట్టకేలకు అతడిని అదుపులోకి తీసుకున్నారు. గతంలో హెూంమంత్రి అనితకు సైతం ఇదే నంబర్ నుంచి బెదిరింపు కాల్స్ వచ్చినట్లు పోలీసులు గుర్తించారు.

# రోడ్ల మరమ్మతులు మరింత వేగవంతం

- అర్ అండ్ బీ అధికారులకు మంత్రి జనార్ధన్‌రెడ్డి ఆదేశం
- పనుల పురోగతిపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- వెనుకబడ్డ అధికారులపై చర్యలుంటాయని స్పష్టీకరణ
- వారాల వారీగా లక్ష్యాలు నిర్దేశించుకోవాలని సూచన



అమరావతి (చైతన్యరథం): సంక్రాంతి పండుగ నాటికి గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా రహదారుల మరమ్మతు పనులను మరింత వేగవంతం చేయాలని ఆర్ అండ్ బీ శాఖ అధికారులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం అనుకున్న లక్ష్యం మేరకు ఒక నెల గడువు మాత్రమే ఉన్న నేపథ్యంలో నిర్దిష్ట కాలవ్యవధిలో పనులను పూర్తి చేసేలా ప్రణాళికలు రచించుకుని ముందుకు సాగాలని సూచించారు. విజయవాడలోని ఈఎన్‌సీ కార్యాలయం నుంచి సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ.. గత 5 ఏళ్ల పాటు పాడైన రహదారులపై ప్రయాణించలేక నరకయాతన అనుభవించిన ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో.. రోడ్ల మరమ్మత్తు పనులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కుందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో అధికారులు ముందుకు సాగాలని ఆదేశించారు. రోడ్ల మరమ్మ తుల పనులకు సంబంధించి డివిజన్ల వారీగా క్షేత్రస్థాయి నుంచి అందుతున్న రోజు వారీ ప్రగతి వివరాలపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. మొత్తంగా రూ. 861 కోట్లతో చేపట్టిన రోడ్ల మరమ్మతులకు సంబంధించి 2,468 కి.మీ మేర రోడ్లను ఇప్పటికి గుంతల రహిత రహదారులుగా తీర్చి దిద్దామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం రోడ్ల ప్రగతిపై ప్రతి వారం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల వివరాలను ఆరా తీస్తున్న నేపథ్యంలో అధికారులు మరింత నిబద్ధతతో పనిచేస్తేనే సకాలంలో అను కున్న లక్ష్యాలను చేరుకోగలమన్నారు. కొన్ని జిల్లాల్లో రోడ్ల మరమ్మతుల పనులు వెనుకబడి ఉండటంపై సంబంధిత డివిజన్ అధికారులపై మంత్రి సీరియస్ అయ్యారు. సకాలంలో పనులు పూర్తి చేయకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి జనార్ధన్‌రెడ్డి హెచ్చరించారు.

### వారాల వారీ లక్ష్యాలు..

ఇటీవల కాలంలో దక్షిణ కోస్తా, రాయలసీమల్లో కురిసిన వర్షాలతో ఆయా ప్రాంతాల్లో పనుల్లో కొంత జాప్యం జరి గిందని, ఇకపై ఆయా ప్రాంతాల్లోనూ మరింత ముమ్మరంగా పనులు ప్రారం భించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయా లని సంబంధిత డివిజన్ల అధికారులకు మంత్రి సూచించారు. ఇప్పటికే దాదాపు అన్ని చోట్లా టెండర్ల ప్రక్రియను పూర్తి చేసిన నేపథ్యంలో పనులను వేగవంతం చేసే విధంగా ముందుకు సాగాలన్నారు. ఇకపై రోడ్ల మరమ్మతుల పనులకు వారం రోజులకు ఒకసారి లక్ష్యం నిర్ధారించుకుని అందుకనుగుణంగా పనిచేయాలన్నారు. మంగళవారం మరొకసారి వారాల వారీ ప్రణాళికలు – టార్గెట్‌కు సంబంధించి సమీక్ష చేస్తానని, అధికారులందరూ అందుకనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఏ వారంలో ఎన్ని కి.మీ పనులు చేయాగలరో లక్ష్యం నిర్దేశించుకుని నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. నూతన సంవత్సరంలో రాష్ట్రంలో రోడ్లకు సంబంధించి ఎటువంటి విమర్శలకు తావు లేకుండా క్షేత్రస్థాయిలో పనితీరు ఉండాలని మంత్రి జనార్ధన్‌రెడ్డి సూచించారు.

### అర్జీలకు త్వరితగతిన పరిష్కారం

రోడ్లకు సంబంధించి ప్రజల నుంచి వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచడం సరికాదని, ఈ విషయంలో అలసత్వం వహించే అధికారులపై కూడా చర్యలు ఉంటాయన్నారు. సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా మిషన్ మోడ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం పనిచేస్తోందని, అదే సమయంలో రోడ్ల నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. రోజువారీ రోడ్ల పనుల ప్రగతికి సంబంధించి అప్‌డేట్స్ అందిస్తూ.. ఎక్కడైనా లోపాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి తక్షణమే సరిదిద్దాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఈఎన్‌సీ నయీముల్లా, శాఖలోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం మాఫియాపై ఉక్కుపాదం

- మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టీకరణ
- విశాఖ పోర్టులో ఆకస్మిక తనిఖీలు
- 483 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్



విశాఖపట్నం(చైతన్యరథం): ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా స్మగ్లింగ్ మాఫియాపై ఉక్కుపాదం మోపుతున్నామని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖల మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. సోమవారం నాడు ఆయన విశాఖ పోర్టులో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యాన్ని గుర్తించి, సీజ్ చేశారు. కంటైనర్ ఫ్రైట్ స్టేషన్‌లో ఎగుమతికి సిద్ధంగా ఉన్న 483 మెట్రిక్ టన్నుల ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని ప్రత్యేక బృందాలు గుర్తించి సీజ్ చేసినట్లు మీడియాకు మంత్రి నాదెండ్ల తెలిపారు. కాకినాడ పోర్టులో నిఘా పెరగడంతో బియ్యం మాఫియా ముఠాలు రెండు నెలలుగా విశాఖ పోర్ట్‌ను ఎంచుకున్నట్లు గుర్తించామన్నారు. దీనిపై మరింత లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో  కాకినాడ పోర్టు నుంచి కోటి 38 లక్షల మెట్రిక్ టన్నులు, అదే విధంగా విశాఖపట్నం పోర్టు నుంచి దాదాపు 36 వేల మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యాన్ని ఎగుమతి చేశారని తెలిపారు. సుమారుగా అంచనా వేసుకుంటే అక్రమంగా తరలించిన బియ్యం విలువ రూ.12 వేల కోట్లు ఉంటుందన్నారు. కాకినాడ పోర్టులో నిఘా పెంచడంతో విశాఖ పోర్టు నుండి గత రెండు నెలల కాలంలో 70వేల మెట్రిక్ టన్నుల బియ్యం తరలించినట్లు తెలిపారు. ఇటీవల అధికారుతో సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్‌ను అప్రమత్తం చేశామన్నారు. పక్కా సమాచారం ఆధారంగానే తనిఖీలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెండు పోర్టుల్లో నిఘాను పెంచామని ఈ క్రమంలో పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు తనిఖీల్లో బయటపడిందన్నారు. రేషన్ బియ్యం అక్రమాలను అడ్డుకునేందుకు కృత నిశ్చయంతో ముందుకు వెళు తున్నామన్నారు.  రేషన్ బియ్యం అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నాయన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా నిగ్గుతేల్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిట్‌ను ఏర్పాటు చేశారన్నారు. విశాఖలో పట్టుబడ్డ బియ్యం అక్రమ రవాణాపై సిట్‌కు నివేదిక అందజేస్తామన్నారు.

### దళారుల చేతిలో మోసపోవద్దు: మంత్రి నాదెండ్ల

శ్రీకాకుళం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ధాన్యం కొనుగోలులో అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు బకాయిలు చెల్లించకుండా వారిని మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను సైతం చంద్రబాబు సర్కారే చెల్లించినట్లు నాదెండ్ల వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం కలిశెట్టిగూడెంలో సోమవారం మంత్రి మనోహర్ పర్యటించి స్థానికంగా  ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది శ్రీకాకుళం జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తూ, వారికి మంచి చేయాలనే ఉద్దేశంతో నిరంతరం కష్టపడుతున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో గతేడాది ఈ సమయానికి శ్రీకాకుళం జిల్లాలో 7,217 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వంలో 1.15 లక్షల మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేశామని తెలిపారు. రూ.253 కోట్లు రైతుల ఖాతాల్లో ఇప్పటికే జమ చేశాం. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదు. అలా ఆందోళన చెంది దళారులకు తక్కువ ధరకే విక్రయించవద్దు. రైతులకు కనీస మద్దతు ధర వచ్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ధాన్యంలో తేమ 20 శాతం వరకు ఉన్నా కొనుగోలు చేస్తున్నాం. వర్షం వస్తే ధాన్యం తడిసిపోకుండా రైతులకు అందించేందుకు టార్పాలిన్లు సైతం మొదటిసారి అందుబాటులోకి తెచ్చాం. మిల్లర్లకు ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించాం. కాబట్టి వారంతా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి. రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల హెచ్చరించారు.

చైతన్యరథం



# రెండేళ్లల్లో అన్ని గ్రామాలకు
# రహదారి సౌకర్యం

- పీహెచ్సీలపై ప్రత్యేక దృష్టి
- ఐదేళ్ళలో ప్రతి ఇంటికి తాగునీరు
- ఐటీడీఏలకు పూర్వ వైభవం
- ఉద్యాన పంటలకు ప్రోత్సాహం, పండ్ల పరిశ్రమల ఏర్పాటు
- సంక్రాంతి నాటికి గుంతలు లేని రహదారులు
- ప్రజా ప్రతినిధులు, అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి
- మన్యం జిల్లా డీఆర్సీ సమావేశంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

పార్వతీపురం (చైతన్యరథం): ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగుల సమష్టి కృషి, సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పార్వతీపురం మన్యం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పార్వతీపురం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ(డిఆర్సీ) సమావేశం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 33 శాతం గిరిజనులు ఉండే ఈ ప్రాంతం పూర్తిగా పేదరికంతో కూడిన జిల్లా అని తెలిపారు. ఇటువంటి జిల్లాకు ఇన్‌ఛార్జి మంత్రిగా బాధ్యత తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటికీ చాలా గ్రామాలకు రహదారి సదుపాయం లేదని, ఆరోగ్యం బాగాలేకపోతే డోలీ మోతలు తప్పకపోవడం విచారకరమన్నారు. అన్ని మండలాల్లో రోడ్డు సదుపాయం లేని గ్రామాలను గుర్తించి, రానున్న రెండేళ్లలో అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడమే తన ముందున్న లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన నిధులను సమకూరుస్తామని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి ఆటో లేదా అంబులెన్సు వెళ్లేలా వసతులు కల్పిస్తామన్నారు. వీటితో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపైనా దృష్టి సారించాల్సి ఉందని, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సహకరిస్తే మార్పు తీసుకురాగలననే నమ్మకం తనకు ఉందని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని, ఇందుకు అవసరమైన నిధుల కోసం అన్ని ప్రయత్నాలు చేస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రారంభించి నిలిచి పోయిన పనులను ప్రాధాన్యత క్రమంలో దశల వారీగా చేపడతామని అన్నారు. ముఖ్యంగా మధ్య, చిన్న తరహా నీటి పారుదల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. ఇప్పటికే జిల్లాపై అవగాహన వచ్చిందని, ప్రతి నియోజకవర్గంలో ఇటువంటి సమావేశాలు నిర్వహించడం వలన స్థానిక సమస్యలు కూడా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. గిరిజన ప్రాంతం ఎక్కువగా ఉన్నందున ఈ ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ వహించి కొద్ది రోజుల్లోనే శాశ్వతంగా గుర్తుండిపోయే పనులను చేపడతామని మంత్రి వివరించారు.

### సాగునీటి సమస్య పరిష్కారంపై దృష్టి

జిల్లాలో 15 మండలాలకు గాను 37 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్సీలు) ఉన్నాయని, అవసరమైన పీహెచ్సీలు ఉన్నప్పటికీ, అందులో వైద్యులు, సదుపాయాలు, మందులు ఉండాలని, రోగులు వస్తే అవసరమైన చికిత్స అందించే పరిస్థితి ఉండాలని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పీహెచ్సీలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, వైద్యులు, మందులు, అంబులెన్సులు వంటి సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. రక్తహీనత లోపం జిల్లాలో ఎక్కువగా ఉందని, దీనిపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పిస్తామని చెప్పారు. రానున్న ఐదేళ్లలో ప్రతి ఇంటికీ తాగునీటి వసతి కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. జిల్లాలో ఝంజావతి, తోటపల్లి, వంశధార, ఇతర నీటి వనరులు ఉన్నాయని, వాటిని సమగ్రంగా ఉపయోగించుకొని మన్యం జిల్లా తొలిస్థానంలో నిలవాలని, ఆ బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వర్షాలపైనే ఆధారపడి వ్యవసాయం జరుగుతోందని, ఝంజావతికి అంతరాష్ట్ర సమస్య ఉందని, ఆ సమస్యను పరిష్కరించుకుని, ఎత్తిపోతల పథకాలపై దృష్టి సారిస్తే జిల్లాలో సాగునీటి సమస్య తీరుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. జిల్లాలో రెండు ఐటీడీఏలు ఉన్నప్పటికీ గత ఐదేళ్లలో పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, వాటికి పునరుజ్జీవం తీసుకువస్తామని మంత్రి చెప్పారు. లాభసాటి ఉద్యానవన పంటలను ప్రోత్సహించి, పండ్ల పరిశ్రమలను స్థాపించి మరింత అధిక లాభాలు ఆర్జించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇక్కడ మామిడి, పైనాపిల్ వంటి పండ్ల రసాల తయారుచేసే పరిశ్రమలను నెలకొల్పాలని, ఇందుకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇప్పించి ఎంఎస్ఎంఈ లను ప్రోత్సహించాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

### జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దాం

ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని, పూర్తి స్థాయి అధికారులు కూడా లేరని, అందువలన అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉన్నందున, దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మంత్రి వివరించారు. రూ. 850 కోట్లతో గుంతలు లేని రహదారుల నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని, ఈ పనులన్నీ సంక్రాంతి నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అలాగే విద్యపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గత ఐదేళ్లలో వేలాది పాఠశాలలు మూతపడ్డాయని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 17 డీఎస్సీలు జరిగితే, అందులో 11 డీఎస్సీలు టీడీపీ ప్రభుత్వమే నిర్వహించిందని తెలిపారు. మరో 5 మాసాల్లో మెగా డీఎస్సీ నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. శ్రీకాకుళం సమగ్ర కలెక్టరేట్ భవనం మాదిరిగా జిల్లాలో కూడా కొత్త కలెక్టరేట్ నిర్మాణం జరగాలని, ఇప్పటికే కేటాయించిన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, అధికారుల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దామని మంత్రి ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు. జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కళ్ళాల్లోని ధాన్యాన్ని తడవకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అవసరమైతే రవాణా ఏర్పాట్లు చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లు యాజమాన్యం రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏనుగుల దాడితో రైతులు పండించిన పంటలు నష్టంపోకుండా తగిన చర్యలు చేపట్టాలని డీఎఫ్ఓను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో ఉన్న పిచ్చి మొక్కలను ఉపాధిహామీ పథకం కింద తొలగించేలా చర్యలు చేపట్టాలని డ్వామా పీడీని ఆదేశించారు. గ్రామ సచివాలయాల్లో ఉన్న వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య సహాయకుల పోస్టులను సంబంధిత శాఖల పరిధిలోకి తీసుకువస్తామని చెప్పారు. త్వరలో వెటర్నరీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీచేస్తామని, వెటర్నరీ బిల్డింగులను నాబార్డ్ నిధులతో నిర్మిస్తామని అన్నారు. జిల్లాలో సమీకృత భూసార పరీక్షా కేంద్రాన్ని, మత్స్య పెంపక కేంద్రాన్ని, జిల్లా కేంద్ర సహకార బ్యాంకును మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సూపర్ - 6 హామీలన్నీ తప్పక అమలుచేస్తామని, త్వరలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని అమలు చేస్తామని మంత్రి తెలిపారు. జిల్లాలో రూ. 140 కోట్లతో ఆధునిక వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

### అందరి సమన్వయంతో అభివృద్ధి: మంత్రి సంధ్యారాణి

రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు, రహదారులకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు, సూచనల మేరకు ఇప్పటికే రహదారులతో పాటు ఇతర అభివృద్ధి పనులు గత ఆరు మాసాలుగా జరుగుతూ, జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు.

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఇన్‌ఛార్జి మంత్రి సూచనలు, సలహాలతో జిల్లాను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు కృషిచేస్తామని వివరించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక రాజేశ్వరి, ట్రైకార్ చైర్మన్ బొరగాం శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు ఇందుకూరి రఘురామరాజు, పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలు బోనెల విజయచంద్ర, నిమ్మక జయకృష్ణ, పార్వతీపురం మునిసిపల్ చైర్మన్ బి. విజయగౌరి, జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి, జేసీ ఎస్ఎస్ శోభిక, సబ్ కలెక్టర్లు అశుతోష్ శ్రీవాస్తవ, సీ యశ్వంత్ కుమార్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చదువులను చట్టుబండలు చేసి.. ఇప్పుడు పిచ్చి ప్రేలాపనలు

- జగన్‌పై మండిపడ్డ మంత్రి అనగాని
- విద్యావ్యవస్థను గాడిన పెట్టేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి
- అడ్డుకునేందుకు అబద్ధాలతో జగన్ తప్పుడు ప్రచారం
- వైఖరి మారకపోతే జీరో రెడ్డిగా మారటం ఖాయం

అమరావతి: వైసీపీ హయాంలో విద్యార్థులు, ఉపాధ్యాయులపై మోయలేని భారాన్ని మోపి విద్యా వ్యవస్థను నాశనం చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. వైసీపీ అధినేత జగన్ కంటే మహానటులు ఎవరూ లేరని ధ్వజమెత్తారు. పదే పదే అబద్ధాలు చెప్పడంతోపాటు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి కూడా ప్రజా రక్షకుడిగా చెప్పుకోవడం ఆయనకే సాధ్యమైందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు హత్యలు, దాడులు, అక్రమ కేసులతో అరాచకపాలన సాగించి.. ఇప్పుడేమో మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో పదో తరగతిలో ఉత్తీర్ణతా శాతం ఘోరంగా పడిపోయిందని దుయ్యబట్టారు. భ్రష్టుపట్టిన విద్యా వ్యవస్థను దారిలో పెట్టి రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ మార్చేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న శ్రమను నటన అంటున్నారని మండిపడ్డారు. గాడితప్పిన విద్యా వ్యవస్థను యువనేత, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కష్టపడి బాగు చేస్తుంటే చూసి సహించలేక తప్పుడు ప్రచారాలతో జగన్ పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకకైనా నటించడం ఆపి ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని హితవు పలికారు. లేకుంటే ఇప్పటికే లెవెన్ రెడ్డిగా ఉన్న జగన్.. పెద్ద జీరో రెడ్డిగా మారిపోతాడని హెచ్చరించారు.



# భూ సమస్యల అర్జీలకు 45 రోజుల్లో పరిష్కారం




కడప/ప్రొద్దుటూరు (చైతన్యరథం): ప్రజల ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, వీటి ల్లో వచ్చే వినతులకు 45 రోజుల్లో పరిష్కారం చూపుతా మని కడప జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు నియోజక వర్గం దొరసానిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించి న రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డితో కలిసి మంత్రి సవితమ్మ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గడిచిన ఐదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా భూ దందాలు, ఆక్రమణలు, కబ్జాలు చోటుచేసుకున్నాయన్నారు. గత పాలకులు పేదల భూములను కాజేశారన్నారు. వైసీపీ నేతలు దౌర్జన్యంగా తమ భూములు ఆక్రమించుకున్నా రంటూ పెద్ద సంఖ్యలో బాధితులు తమ ప్రభుత్వానికి వివిధ కార్యక్రమాల ద్వారా వినతి పత్రాలు అందజేశార న్నారు. గత 5 నెలల కాలంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై లక్షా 70 వేలకు పైగా వినతులు రాగా అందులో 80వేల వరకు భూ కబ్జాలు, భూ సమస్యల పైనే వచ్చాయన్నారు. బాధితుల నుంచి వస్తున్న వినతు ల నేపథ్యంలో భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఈ సదస్సు ల్లో రెవెన్యూ, అటవీ, దేవాదాయ శాఖ అధికారులు రికార్డులతో సహా పాల్గొంటున్నారన్నారు.

- దొరసానిపల్లిలో రెవెన్యూ సదస్సులో మంత్రి సవిత స్పష్టీకరణ
- భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు
- ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపొద్దు
- రాయలసీమ ద్రోహి జగన్

ప్రజల నుంచి వచ్చే అర్జీలకు 45రోజుల్లో పరిష్కారాలు చూపుతామ న్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం చూపొ ద్దని అధికారులకు మంత్రి ఆదేశించారు. కార్యాలయా లకు వచ్చే సందర్శకులతో దురుసుగా ప్రవర్తించొద్దని మంత్రి సవిత స్పష్టం చేశారు

### అభివృద్ధి, సంక్షేమం పరుగులు

సీఎం చంద్రబాబునాయుడి నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం 5 నెలల కాలంలోనే అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తోందన్నారు. ఒకవైపు పల్లె పండుగ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్న క్యాంటీన్లను పునురుద్ధరించామన్నా రు. ఉచిత ఇసుక అందజేస్తున్నామన్నారు. ప్రజల ఆస్తు లు కొట్టేయడానికి జగన్ రెడ్డి తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేశామన్నారు. 5 ఏళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న మాట మీద నిలబడి, మెగా డీఎస్సీ నిర్వ హణకు సీఎం చంద్రబాబునాయుడు తొలి సంతకం చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తం గా పరిశ్రమల స్థాపనకు పెట్టుబడుదారులను ఆహ్వాని స్తున్నామన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతున్నారన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి సవిత వివరించారు.

### నేతన్నల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు

రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకు రాడానికి సీఎం చంద్రబాబునాయుడు కృతనిశ్చయం తో ఉన్నారని మంత్రి సవిత తెలిపారు. 5 నెలల కాలంలో 5 సార్లు చేనేతపై సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారన్నారు. రూ.10 వేల కోట్ల పెట్టుబడులతో నూతన టెక్స్‌టైల్ పాలసీ తీసుకొస్తున్నామన్నారు. మైల వరంలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేయబోతున్నామ న్నారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే రూ.4 వేల చొప్పున వృద్ధాప్యపు పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. త్రిఫ్ట్ ఫండ్, వీవర్స్ ముద్ర పథకాలు అమలు చేస్తున్నా మన్నారు. నేతన్నలకు ఆరోగ్య బీమా పథకం అందజే యబోతున్నామన్నారు. చేనేత వస్త్రాలపై 5 శాతం మేర జీఎస్టీ రియింబర్స్‌మెంట్ ఇవ్వబోతున్నామన్నారు. చేనే త కార్మికులకు 200 యూనిట్ల వరకు, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచే చేనేత వస్త్రాల విక్రయానికి చేనేత బజార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి సీఎం చంద్రాబు ఎంతో ప్రాధాన్యమిస్తున్నారని, ఈ ప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతున్న నమ్మకం చేనేత కార్మికుల్లో ఏర్పడిందని మంత్రి తెలిపారు. బీసీల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధా న్యమిస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. ఇటీవల విడుదల చేసిన రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు భారీ ఎత్తున నిధులు కేటాయించారన్నారు. బీసీ యువతకు ఉపాధి కల్పనకు 50 శాతం సబ్సిడీతో కూడిన రుణాలు అందజేయనున్నామన్నారు.

### రాయలసీమ ద్రోహి జగన్

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని మంత్రి సవిత మండి పడ్డారు. జగన్ పాలనలో అన్ని శాఖలు లక్షల కోట్ల రూపాయల మేర అప్పుల్లో కూరుకుపోయాయన్నారు. చివరికి సొంత ప్రాంతం రాయలసీమలో కూడా జగన్ ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఇదే విషయం గత నెలలో నిర్వ హించిన సమీక్షలో వెల్లడైందని, ఇది ఎంతో బాధాకర మన్నారు.

అన్నమయ్య డ్యామ్ కొట్టకుపోయినా, ఎందరో మృత్యువాతపడినా జగన్ పరామర్శ కూడా చేయ లేదన్నారు. రాయలసీమ ద్రోహి జగన్ అని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రొద్దుటూరు నియోజక వర్గ ప్రజలు సీనియర్ రాజకీయ నేత, ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిని ఎన్నుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. ఆయన ప్రజా సేవలో ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. రాయలసీమ అభివృద్ధిలో వరదరాజుల రెడ్డి పాత్ర కీలకమని మంత్రి తెలిపారు.

### మాది మంచి ప్రభుత్వం

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డితో కలిసి మంత్రి సవిత మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీనీ తమ ప్రభుత్వం నెరవేరుస్తోందని తెలిపారు. పెన్షన్లు పెంచామని, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, ఉచిత ఇసుక అందజేస్తున్నామని, పల్లె పండుగ పేరుతో గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో భూ దందాలు దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.

గత ప్రభుత్వంలో అధికారులుగానీ, మంత్రులుగానీ, ఎమ్మెల్యేలుగానీ ప్రజలకు కనిపించలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజాప్రతినిదులు, అధికారులంతా ప్రజల ముంగిటకు వెళ్తున్నామని, తమది మంచి ప్రభుత్వమని మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశాల్లో జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, ఆర్డీవో ఆద్య, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధుల, అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీలో సంస్కరణలు అవసరం

- ప్రత్యేక గుర్తింపు కార్డుతో అక్రమాలకు చెక్
- పథకాలకు ఏ శాఖకు ఆ శాఖ జారీ చేయాలి
- 20 సూత్రాల అమలు చైర్మన్ లంకా దినకర్



అమరావతి(చైతన్యరథం): అన్ని సంక్షేమ పథకాలకు ఏకైక అర్హత రేషన్‌కార్డు అనే విధానానికి స్వస్తి పలికి ఏ పథకానికి సంబంధించిన గుర్తింపు కార్డును ఆ శాఖ ద్వారానే జారీ చేయడం ద్వారా రేషన్ బియ్యం అక్రమ తరలింపు ముఠాను నియంత్రించవచ్చని 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని తన చాంబరులో మీడియాతో మాట్లాడుతూ రేషన్ బియ్యం పంపిణీలో సంస్కరణలు తేవాల్సిన అవసరం ఎంతో ఉందని, అందుకు ప్రత్యేక గుర్తింపు కార్డులు సంబంధిత శాఖ ద్వారా జారీ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పీడీఎఫ్ బియ్యం దుర్వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ పేదల బియ్యం దోపిడీ ముఠా ఆట కట్టిస్తుందన్నారు. కాకినాడ పోర్టులో కూలీలకు పని కల్పించడం అంటే అవినీతి బియ్యం వ్యాపారంతో కాదని, సక్రమమైన ఎగుమతులు - దిగుమతులతో అనే విషయాన్ని అంద రూ గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. పేదలకు పట్టెడన్నం పెట్టడానికి ఎన్టీఆర్ రూ.2లకే కిలో బియ్యం పథకం ప్రారంభించారని చెప్పారు. ప్రధాని మోదీ ఉచిత బియ్యం పంపిణీ చేయాలనే ఉద్దేశంతో గరీబ్ కల్యాణ్ అన్న యోజన ప్రారంభించారని, దీనికి జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ఇచ్చే బియ్యం అదనమన్నారు.

కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు ఆకలి తీర్చాలని రెట్టింపు బియ్యం ఇస్తే, ఆ బియ్యాన్ని విదేశాలకు మళ్లించడం ఎంతో క్రూరమైన చర్య అని మండిపడ్డారు. 2019 - 24 మధ్య పేదలకు అందాల్సిన రూ.80 వేల కోట్ల ఉచిత బియ్యంలో సింహ భాగం అవినీతిపరులకు ఆదా య మార్గంగా మారిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఉచిత బియ్యం కోసం సంవత్సరానికి సగటున రూ.16 వేల కోట్లు వెచ్చిస్తున్న నిధులు దుర్వినియోగం కావడం బాధాకరమన్నారు. ప్రస్తుతం దాదాపు రూ.10 వేల కోట్లు కేంద్రానికి, రూ.6 వేల కోట్లు రాష్ట్రానికి ఉచిత బియ్యం కోసం వ్యయం అవుతుందని, గడచిన ఐదేళ్లలో రమారమి మొత్తం రూ.80 వేల కోట్లు ఖర్చు అయితే కేంద్ర ప్రభుత్వం రూ.50 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.30 వేల కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. ఇప్పటివరకు అధికారుల నుంచి లభించిన సమాచారం మేరకు 2019 - 24 మధ్య రాష్ట్ర ప్రభుత్వం చేసిన వ్యయం దాదాపు రూ.30,000 కోట్లు కాగా 59,08,146 రేషన్‌కార్డులకు 1,63,51,364 మంది లబ్ధిదారులు ఉన్నట్లు చెప్పారు. 2019 - 24 మధ్య కేంద్ర ప్రభుత్వం దాదాపు చేసిన వ్యయం రూ.49,200 కోట్లు కాగా 89,35,525 కార్డులకు 2,68,30,006 మంది లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. మొత్తం రేషన్‌కార్డులు 1,48,43,671 అయితే లబ్ధిదారుల సంఖ్య 4,31,81,370 మంది ఉన్నారని.. మొత్తం వ్యయం రూ.79,200 కోట్లు అవుతుందని వివరించారు.

చైతన్యరథం

# వల్లభనేని వంశీ అనుచరుల అక్రమాలపై ఫిర్యాదు

- చర్యలు తీసుకోవాలని గన్నవరం వాసుల వినతి
- ఉద్యోగాల పేరుతో రూ1.30 కోట్లకు టోకరా
- టీడీపీ అనుకూలురమని భూ కబ్జాకు వైసీపీ యత్నం
- ఇంటిని కూల్చేస్తామని వైసీపీ నేతల బెదిరింపులు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల గోడు

మంగళగిరి(చైతన్యరథం): గత ప్రభుత్వంలో గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి బినామీలుగా ఉండి ఆయన అరాచకాలకు తొత్తులుగా వ్యవహరిస్తున్న నిమ్మగడ్డ బ్రాహ్మణి, తోడెటి బెంజిమెన్, తోడెటి విజయ్‌కుమార్, చిలువూరి జయరాజు, చిలువూరి జాన్, దొండపాటి ప్రభాకర్, గొర్దళ్ల రామారావు, పింద్రాల పుల్లయ్యలపై చర్యలు తీసు కోవాలని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజావినతుల కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గానికి చెందిన బొద్దు విజయ్‌కుమార్, హరీష్ తదితరులు ఫిర్యాదు చేశారు.

టీడీపీ కార్యాలయంపై దాడితో పాటు రౌడీయిజం, సెటిల్‌మెంట్లు, భూ కబ్జాలు, సంతకాల ఫోర్జరీలు, అక్రమ రిజిస్ట్రేషన్లతో బ్యాంకులకు కుచ్చు టోపీ పెట్టి వారు అనేక మోసాలకు పాల్పడ్డారని వివరించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్, హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్యబాబు అర్జీలు స్వీకరించారు.

– తాము టీడీపీ సానుభూతిపరులమన్న కక్షతో తమ పొలాన్ని కబ్జా చేసేందుకు కుట్ర చేసి తమపై అక్రమ కేసులు పెట్టి మాజీ ఎమ్మెల్యే సాయిప్రతాప్‌రెడ్డి, బాలనాగిరెడ్డి అనుచరులు నాగరాజు, ఉరుకుందప్పలు తమను వేధిస్తున్నారని కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామానికి చెందిన మహదేవప్ప ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

– తిరుపతి జిల్లా రేణిగుంటకు చెందిన లీలావతి, పలువురు బాధితులు సమస్యను వివరిస్తూ టీటీడీ, రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసి తమ వద్ద రూ.1.30 కోట్లు కృష్ణమూర్తి, అతని భార్య తీసుకున్నారు.. వారిపై చర్యలు తీసుకుని తమకు డబ్బు లు ఇప్పించాలని మొరపెట్టుకున్నారు.





– తాను పదేళ్లుగా ఉంటూ ఇంటి పన్ను, కరెంట్ బిల్లు కట్టుకుంటున్న ఇంటిని వైసీపీ నేతలు కూల్చేస్తామని బెదిరిస్తున్నారని తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ తారకానగర్‌కు చెందిన కె.సంపూర్ణమ్మ ఫిర్యాదు చేసింది. తన ఇంటికి పట్టా మంజూరు చేసి తనను బెదిరిస్తున్న వైసీపీ నేతలను శిక్షించాలని విజ్ఞప్తి చేసింది

– తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని పోలీసులను అభ్యర్థిస్తే తన దగ్గర డబ్బు లు తీసుకున్న వ్యక్తి వెనుక వైసీపీ నేతలు ఉన్నారని వారితో వెళ్లి మాట్లాడుకోవాలని చెబుతున్నారని కడప జిల్లా పులివెందులకు చెందిన ఫక్ృద్దీన్ ఫిర్యాదు చేశారు. చంద్రగిరి గ్రామానికి చెందిన కుమార్ బాబు నుంచి తనకు రావాల్సిన డబ్బులు రూ.2 లక్షలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.



– విభిన్న ప్రతిభావంతులమైన తమకు 2017లో చిట్వేలి మండలం గట్టుమీదపల్లి వద్ద ప్రభు త్వం ఇచ్చిన ఇంటి స్థలాలను ఇప్పటికీ చూపించలేదు.. తమకు కేటాయించిన ఇంటి స్థలాలను తమకు అప్పగించాలని అన్నమయ్య జిల్లా చిట్వేలి మండం తిమ్మాయ పాలెంకు చెందిన పలువురు విభిన్న ప్రతిభావంతులు విజ్ఞప్తి చేశారు.

– వర్షం నీరు బయటకు వెళ్లకుండా నల్లూరి నాగేశ్వరరావు, సింగయ్యలు మట్టి కట్టలు అడ్డం వేయడంతో తమ పొలాలు మునిగి ఇబ్బంది పడుతున్నామని వారిపై చర్యలు తీసుకుని వర్షపు నీటితో పంట పొలాలు మునగకుండా చూడాలని గుంటూరు జిల్లా వట్టి చెరుకూరు మండలం కొర్నెపాడు గ్రామానికి చెందిన పలువురు రైతులు విజ్ఞప్తి చేశారు.

– గత వైసీపీ ప్రభుత్వంలో జీఎన్‌ఎస్‌ఎస్ ప్రాజెక్ట్ కింద తమ పొలం నుంచి తాగునీటి పైపులైన్ వెళ్లింది..తమకు రావాల్సిన పరిహారాన్ని వైసీపీ నేతలు రాకుండా అడ్డుకున్నారు..తమకు రావాల్సిన పరిహారం ఇప్పించాలని కడప జిల్లా వెంపల్లె మండలా నికి చెందిన సింగిరెడ్డి రామమునిరెడ్డి వినతిపత్రం అందజేశారు.

# విశాఖ డెయిరీలో సభా సంఘం పరిశీలన

- సందేహాలు మరింత పెరిగాయన్న చైర్మన్ జ్యోతుల నెహ్రూ

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ డెయిరీలో జరిగిన అక్రమాలను నిగ్గు తేల్చేందుకు ఏర్పాటు చేసిన సభాసంఘం సోమవారం విశాఖ డెయిరీని పరిశీలించింది. సభాసంఘం చైర్మన్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో సభ్యులు విశాఖ డెయిరీని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్పీకర్ ఆదేశాలతో డెయిరీని పరిశీలించినట్లు చెప్పారు. పరిశీలన తర్వాత సందేహాలు మరింత పెరిగాయని, వాటి నివృత్తికి నిపుణుల కమిటీ సహకారం తీసుకుంటామని చెప్పారు. విశాఖ డెయిరీపై ఆడిట్ జరగాల్సి ఉందన్నారు. హౌస్ కమిటీ పరిశీలన సమయంలో డెయిరీ చైర్మన్ హాజరు కాలేదు. మాతో కేవలం ఎండీ మాత్రమే మాట్లాడారు. విశాఖ డెయిరీ 4 జిల్లాల పరిధిలో ఉంది. ఆయా జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తాం. పాడి రైతులకు నష్టం జరగకుండా నిర్ణయం తీసుకుంటాం. మా కమిటీ నివేదికను అసెంబ్లీకి అందిస్తామని పరిశీలన అనంతరం జ్యోతుల నెహ్రూ చెప్పారు.

స్పీకర్ ఆదేశాలతోనే విశాఖ డెయిరీపై హౌస్ కమిటీ వేసినట్లు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. డెయిరీ విషయంలో అనేక అనుమానాలు, సందేహాలు ఉన్నాయన్నారు. పాడి రైతులను అడిగితే డబ్బులు తగ్గించారంటున్నారని, యాజమాన్యం మాత్రం అదేమీ లేదని చెబుతోందని మీడియాకు తెలిపారు. డెయిరీని హౌస్ కమిటీ మరోమారు పరిశీలిస్తుందని తెలిపారు.

విశాఖ డెయిరీలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై విచారణకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చైర్మన్‌గా, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, పల్లా శ్రీనివాసరావు, గౌతు శిరీష, ఆర్వీఎస్‌కే రంగారావు, దాట్ల సుబ్బరాజులు సభ్యులుగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు హౌస్ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.



# రెవెన్యూ సదస్సులకు పోటెత్తుతున్న అర్జీలు

- ఇప్పటివరకు వచ్చిన వినతులు 19,403
- భూ సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం
- 1,012 సదస్సులకు 62,868 మంది హాజరు
- నాలుగోరోజు పాల్గొన్న మంత్రి సవిత, ఎమ్మెల్యేలు



అమరావతి(చైతన్యరథం): భూ సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో అధికారులకు పెద్దఎత్తున వినతులు/ఫిర్యాదులు వస్తు న్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు 6వ తేదీన శు క్రవారం నుంచి ప్రారంభం కాగా జనవరి 8వ తేదీ వరకు కార్యక్రమం జరుగుతుంది. వచ్చిన వినతులను వెంటనే పరిశీ లించి వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుల్లో తహసీల్దార్, ఇతర సిబ్బంది కూడా అందుబాటులో ఉంటున్నారు. 8వ తేదీన మూడో రోజు నాటికి 695 సదస్సులు, 9వ తేదీన నాలుగోరోజు నాటికి మొత్తం 1,012 రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహించింది. ఇప్పటివరకు ఈ రెవెన్యూ సదస్సులకు 62,868 మంది ప్రజలు హాజరయ్యారు. ఈ నాలుగురోజుల్లో మొత్తం 19,403 విన తులు స్వీకరించగా..170 సమస్యలకు ప్రభుత్వం తక్షణ పరిష్కారం చూపించింది. రెవె న్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన 19,403 వినతులు/ఫిర్యాదుల్లో హక్కుల రికార్డు ఆర్‌వోఆర్ (7207), అసైన్‌మెంట్ హౌస్ సైట్స్ (1116), ఏజెన్సీ ల్యాండ్ ప్రాబ్ల మ్స్ (872), అసైన్‌మెంట్ ప్రభుత్వ భూమి (751), రీసర్వే గ్రీవెన్స్ (710), బౌండరీ డెమార్కేషన్ (658), రీసర్వే-ఎస్ఎస్ఎల్ఆర్ (416), ఎఫ్-లైన్ పిటిషన్స్ (319), 22ఏ భూములు (280), రెవెన్యూ గ్రీవెన్స్ (234), ఇతరమైనవి (6849) ఉన్నాయి. ఇక నాలుగో రోజు సోమవారం జరిగిన సదస్సుల్లో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం దొరసానిపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవిత, ఎమ్మెల్యేలు ఎన్.వరదరాజులరెడ్డి, సి.ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు. గోపాలపట్నం మండలం బుచ్చిరాజుపేట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే గణబాబు, అనకాపల్లి జిల్లా పరవాడ మండలం బర్నికం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పాల్గొన్నారు.

### గురుకుల విద్యార్థులకు

# మెరుగైన వైద్యసేవలు




- ఎయిమ్స్, ఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ మధ్య ఒప్పందం
- 40 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు

అమరావతి(చైతన్యరథం): సాంఘిక సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల్లో విద్యార్థు లకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వైద్యం అందించేందుకు ఎన్డీయే కూటమి ప్రభు త్వం కృషి చేస్తోంది. గురుకుల పాఠశాలల విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించేం దుకు మంగళగిరి ఎయిమ్స్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ (ఏపీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్) అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. సోమవారం ఏపీఎస్‌డబ్ల్యూ ఆర్ఈఐఎస్ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్, ఎయిమ్స్ రీసెర్చ్ డీన్ దీప్తి ఎంవోయూపై సంత కాలు చేశారు. బీమ్(బిల్డింగ్ హెల్త్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఎంపవరింగ్ అడోలెసెంట్) ప్రాజెక్ట్‌లో భాగంగా గురుకులాల్లో పోషకాహార లోపం, రక్తహీనత, దీర్ఘకాలిక వ్యాధులు న్న విద్యార్థులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందిస్తారు. మొదటగా రాష్ట్రవ్యాప్తం గా 40 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేయనున్నారు.

### గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా

# గోపీమూర్తి విజయం



కాకినాడ (చైతన్యరథం): రాష్ట్ర శాసనమండలి, ఉమ్మడి గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఉప ఎన్నికలో బొర్రా గోపీ మూర్తి విజయం సాధించా రు. సోమవారం కాకినాడ జేఎన్టీయూ ప్రాంగణంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియజరిగింది.14 టేబుళ్లపై ఉదయం 8గంటలకు ప్రారంభించిన ఓట్లలెక్కింపుప్రక్రియ మధ్యాహ్నం ఒంటి గంటకే పూర్తయింది. ఈఎన్నికలో మొత్తం పోలైన 15,494 ఓట్లలో 814 చెల్లని ఓట్లు పోగా, మిగిలిన 14,680 వాలిడ్ ఓట్లలో బొర్రా గోపీమూర్తికి తొలి రౌండ్‌లోనే విజయానికి అవసరమైన 50 శాతం కన్నా అధికంగా మొత్తం 9,165ఓట్లు లభించాయి.

ఈ ఎన్నికలో పోటీ చేసిన ఇతర అభ్యర్థులు గంధం నారాయణరావుకు 5,259, పులుగు దీపక్‌కు 102, నామన వెంకట లక్ష్మి (విళ్ల లక్ష్మి)కి 81, డా.కవల నాగేశ్వరరావుకు 73ఓట్లు లభించాయి. వాలిడ్ ఓట్ల ఆధారంగా విజయానికి నిర్దేశించిన కోటా ఓట్ల సంఖ్య 7,341కాగా, వీటికి మించి బొర్రా గోపీమూర్తికి తొలి రౌండ్ కౌంటింగ్‌లోనే 9,165 ఓట్లు లభించాయి. దీంతో ఎన్నికల కమిషన్ ఆమోదంతో బొర్రా గోపీమూర్తి ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ప్రకటించి, ధృవపత్రాన్ని అందజేశారు.

నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి మీడియాతో మాట్లాడుతూ తన పట్ల అపార అభిమానం, నమ్మకంతో తనను ఎమ్మెల్సీగా గెలిపించిన ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. దేశ ప్రగతిలో విద్యారంగ ప్రాత్ర అత్యంత కీలకమైనదన్నారు. ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై రాష్ట్ర శాసనమండలిలో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేసారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పలువురు ప్రముఖులు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ గోపీమూర్తికి అభినందనలు తెలియజేశారు.

# మైనార్టీల ఆత్మ బంధువు ముఖ్యమంత్రి చంద్రబాబు

- పార్టీ కోసం శ్రమించిన తనను ఆదరించారు
- తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను
- మైనార్టీల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా
- అందరి ఆదరాభిమానాలే తనను ఈ స్థాయికి చేర్చాయి
- మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్
- తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో బాధ్యతల స్వీకరణ



విజయవాడ(చైతన్యరథం): తాను ఈ స్థాయికి రావడానికి మీ అందరి ఆదరాభిమా నాలే కారణమని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తెలిపారు. తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల ఆత్మ బంధువు ముఖ్యమంత్రి చంద్ర బాబు అని కొనియాడారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా అనునిత్యం ముఖ్య మంత్రి అప్పజెప్పిన బాధ్యతను నెరవేరుస్తానని, చైర్మన్ పదవి ద్వారా నేను మైనార్టీలకు దగ్గరగా ఉంటూ ప్రభుత్వ పథకాలు వారికి అందేలా పనిచేస్తానని తెలిపారు. లబ్ధిదారులను గుర్తించడానికి అవసరమైతే తానే వారి దగ్గరకు వెళ్లి న్యాయం చేస్తానన్నారు. తల్లి దండ్రుల ప్రార్థనలు, అల్లా దీవెనలు నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయి.. నేను మదరసా లో చదువుకున్నా..గత ప్రభుత్వం మదరసాలను సరిగా నిర్వహించలేదని చెప్పారు. నాకు చైర్మన్ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్‌కు జీవితాంతం రుణ పడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి లోకేష్ స్ఫూర్తిగా ఇప్పటినుంచి తనను కలవటానికి వచ్చేవారు బొకేలు, శాలువాలు కాకుండా పెన్నులు, పెన్సిళ్లు, నోట్‌బుక్స్ తెస్తే వాటిని విద్యాశాఖ ద్వారా విద్యార్థులకు అందిస్తామని చెప్పారు.

### పార్టీ కోసం శ్రమించిన వారికి న్యాయం



ప్రభుత్వ మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారు మహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ముస్తాక్ అహ్మద్ శ్రమే ఆయనకు చైర్మన్ పదవి రావడానికి కారణమని.. నిజాయితీకి పట్టం కట్టేలాగా రాజకీయాలు ప్రక్షాళన జరగాలని ఆయన బలంగా నమ్మే వ్యక్తి అని తెలిపారు. రాష్ట్రంలోని 70కి పైగా నియోజకవర్గాల్లో ఆయన పర్యటించారని, మైనార్టీల్లో పేదరికాన్ని దూరం చేయడానికి కృషి చేయాలని కోరారు. మొదటిసారి స్వర్గీయ ఎన్టీఆర్ మైనార్టీల కోసం ఫైనాన్స్ కార్పొరేషన్‌ను కోటి రూపాయలతో ఏర్పాటు చేశారన్నారు. మైనార్టీలకు సబ్సిడీలతో పథకాలు, వడ్డీ లేని రుణాలు, స్వయం ఉపాధి కోసం మైనార్టీ మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్ తదితర కోర్సుల్లో శిక్షణ అందించేలా చూడాలని కోరారు.

### మైనార్టీల సంక్షేమానికి చంద్రబాబు కృషి

ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్ మాట్లాడుతూ మైనార్టీల కోసం ప్రత్యేక శ్రద్ధ కనపరచిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరే..తాను పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన కాలంలో కూడా ముస్లింలకు, క్రిస్టియన్స్‌కు అనేక నిధులను అందించినట్లు గుర్తు చేశా రు. ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి భారీ మెజార్టీతో 164 సీట్లను ప్రజలు అందించారు..పార్టీ కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ ముఖ్యమంత్రి న్యాయం చేస్తారనడానికి ఇదే నిదర్శనమన్నారు. మైనార్టీ నాయకుడిగా ముస్తాక్ అహ్మద్ అనేక అవమానాలు అనుభవించారు.. అందుకు తగ్గ ఫలితం వచ్చింద న్నారు. మైనార్టీ వర్గాలకు పథకాలు అందించి వారికి చేరువ అయినప్పుడే ముఖ్యమంత్రి ఆశించిన ఫలితం నెరవేరుతుందన్నారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్‌మీరా మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీలు చంద్రబాబు వెంటే నిలిచారని తెలిపా రు. ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారని, వారి మనోభావాలను కాపాడిన వ్యక్తి చంద్రబాబు అని పేర్కొన్నారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర మైనారి టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ చేత ఎండీ యాకూబ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# పార్వతీపురం మన్యం జిల్లాలో రోడ్లకు అధిక ప్రాధాన్యత

◆ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కె అచ్చెన్నాయుడు స్పష్టీకరణ

పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లాలో రోడ్లకు అధిక ప్రాధాన్యత జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా సమీక్ష సమావేశం సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, మన్యం జిల్లాలో రహదారులకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. వ్యవసాయ ఆధారిత నియోజకవర్గం కావడంతో ప్రత్యేక చొరవ చూపి అభివృద్ధికి సహకరించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్, కలెక్టర్, జెసి, ఎస్పీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# జీసీసీ బలోపేతానికి కృషి చేయాలి

◆ కాఫీ కొనుగోలుపై దృష్టిసారించాలి

◆ జీసీసీ సమీక్షా సమావేశంలో చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశం

విశాఖపట్నం (చైతన్యరథం): జీసీసీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. జిసిసి రాష్ట్ర కార్యాలయం విశాఖపట్నంలో సిబ్బందితో సమీక్షా సమావేశం ఎండి కల్పన కుమారి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జిసిసిలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి కాఫీ కొనుగోలుపై దృష్టి సారించాలన్నారు. 1500 నుండి 2000 మెట్రిక్ టన్నులు కాఫీ కొనుగోలు లక్ష్యంగా పనిచేయాలని కోరారు. జిసిసి బలోపేతానికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. గిరిజనులు పండిస్తున్న అటవీ ఉత్పత్తులపై దృష్టి పెట్టాలన్నారు. ఎక్కడ తప్పు జరిగినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాఫీ కొనుగోలులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. జిసిసి పట్ల గిరిజన రైతులకు, ప్రజలకు నమ్మకం కలగాలని, ప్రజలకు జవాబుదారితనంగా మెలగాలని అన్నారు. జిసిసి బలోపేతానికి గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. జిసిసి అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిసిసి ఎండి కల్పనకుమారి రాష్ట్ర, జిల్లా మండల స్థాయి జిసిసి అధికారులు పాల్గొన్నారు.

# ఇకపై రోడ్లకు మహర్దశ

◆ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్పష్టీకరణ



శృంగవరపుకోట (చైతన్యరథం): గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇకపై గ్రామాలు లేని రోడ్లు ఉండవని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు. ఎస్.కోట మండలం ఎస్.కోట పట్టణ కేంద్రంలో గల కలింగెడ్డ, పందిరప్పన్న జంక్షన్ దగ్గర సోమవారం 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామానికి విచ్చేసినందుకు ఎమ్మెల్యే లలిత కుమారికి నాయకులు, గ్రామ ప్రజలందరూ స్వాగతం పలికారు. స్థానిక ప్రజలతో మమేకమై, గ్రామంలో ఎదుర్కొంటున్న డ్రైనేజ్, తాగునీటి కష్టాలు తదితర సమస్యలను ఆమె విని, వీటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల గురించి వివరించి, ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామంలో మరికొన్ని సమస్యలను ప్రజలు ప్రస్తావించగా వాటిపై కూడా ఆమె ప్రత్యేక దృష్టిసారించి పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నేతృత్వంలో సంక్రాంతి నాటికి పాట్ హోల్ ఫ్రీ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్‌ను మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్ నాయుడు,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, జనసేన నాయకులు వబ్బిన సన్యాసినాయుడు,జెడ్పిటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ, క్లస్టర్ ఇంచార్జ్ కాపుగంటి వాసు,ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు సాయిరాం,బోనంగి జ్యోతి అప్పారావు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



◆ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్పష్టీకరణ

శృంగవరపుకోట (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఎస్.కోట మండలం చామలాపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన గ్రామ రెవిన్యూ సదస్సులో శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి పాల్గొన్నారు. ఈ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామస్థాయిలో భూమి తగాదాలు, రీ సర్వే అవకతవకలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామంలో రోజుకు ఒకసారి సమావేశాలు జరుగుతాయన్నారు.తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ, మండల సర్వేయర్ వంటి అధికారులు సమావేశాల్లో పాల్గొంటారని తెలిపారు. అవసరమైతే ఇతర శాఖల అధికారులను కూడా పిలుస్తారు. ప్రతి మండలానికి డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణాధికారిగా వ్యవహరిస్తారన్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో భూముల అక్రమాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సభల ద్వారా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల డాక్యుమెంట్లు, ధరఖాస్తులు తీసుకురావాలని, రశీదు ఇవ్వబడుతుందని చెప్పారు. 45 రోజుల్లో సమస్యల పరిష్కారం ఉంటుందని స్పష్టం చేశారు. సభల అనంతరం రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ టీం ఏర్పాటుచేసి సమస్యల పరిష్కారం పరిశీలించి నివేదిక అందజేస్తుందని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



**పార్వతీపురం మన్యం జిల్లా నర్సిపురం గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించిన ఇన్‌చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు బోనెల విజయ్ చంద్ర, తోయక జగదీశ్వరి, నిమ్మక జయకృష్ణ**



# ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ డ్రైవర్లు, కండక్టర్ల సమస్యలు పరిష్కరించాలి

◆ ఆర్టీసీ విజయనగరం రీజనల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొరకు విజ్ఞప్తి

పాడేరు (చైతన్యరథం): పాడేరు ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ డ్రైవర్లు, కండక్టర్ల సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ విజయనగరం రీజనల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొరకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాడేరు ఆర్టీసీ డిపోలో అవుట్ సోర్సింగ్ కింద 15 మంది డ్రైవర్లు, ఐదుగురు కండక్టర్‌లుగా గత 2 సంవత్సరాల నుండి పనిచేస్తున్నామని తెలిపారు. మేఘున ప్రాంత డ్రైవర్లకు రెస్ట్ ఆఫ్ నైట్ కలిపి 10 డ్యూటీలు పైనే ఉంటుందని, కానీ గిరిజన ప్రాంత డ్రైవర్లకు, కండక్టర్ లకు 10 డ్యూటీలో లోపలే పని చేయిస్తున్నారని తెలిపారు. తాము సుమారు 30 కిలోమీటర్ల దూరం నుండి డ్యూటీకి వస్తున్నప్పటికీ మాకు ఆర్టీసీ నుండి ఎటువంటి బస్సు సౌకర్యం లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తమకు కనీస అలవెన్స్ కూడా కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెల జీతం ఫోన్‌పే ద్వారా కాకుండా ఎకౌంట్లో నగదును జమ చేయాలని విన్నవించారు. ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు పనిచేస్తున్న కేవలం సింగిల్ డ్యూటీగానే పరిగణిస్తూ నెల జీతం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. వీటిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు తన వంతు కృషి చేసి మీ సమస్యలు పరిష్కరిస్తానని డ్రైవర్లకు, కండక్టర్లకు హామీ ఇచ్చారు.



# బాలికల హాస్టల్ వార్డెన్ నీరజ కుమారిపై విచారణ

కొత్తవలస (చైతన్యరథం): కొత్తవలస బాలికల హాస్టల్ వార్డెన్ నీరజ కుమారిపై విచారణ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. సోమవారం కొత్తవలస బాలికల హాస్టల్ వార్డెన్ నీరజ కుమారిపై విద్యార్థునిలు పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీంతో స్థానిక ఎమ్మెల్యే కోళ్ల కుమారి బాలికల హాస్టల్‌ను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డెన్ నీరజ కుమారిపై విద్యార్థినులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె నుంచి వివరణ కోసం కొన్ని ప్రశ్నలు అడగ్గా ఆమె సరైన సమాధానం చెప్పకపోవడంతో ఎమ్మెల్యే మండిపడ్డారు. ఇంకా ఏమైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థినులను కోరారు. భోజనం సౌకర్యం కూడా సరిగ్గా కల్పించట్లేదని ఎమ్మెల్యే దృష్టికి విద్యార్థినులు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస మండల అధ్యక్షులు, గొరపల్లి రాము, మండల అధికారులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో గృహ నిర్మాణ లక్ష్యాలు సాధించాలి

◆ఇచ్చిన టార్గెట్ సకాలంలో పూర్తిచేయకపోతే చర్యలు

◆రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టీకరణ



నూజివీడు (చైతన్యరథం): ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు.

నూజివీడు ఆర్ అండ్ బి విశ్రాంత భవన సమావేశ మందిరంలో గృహనిర్మాణ పనుల ప్రగతిపై హౌసింగ్ అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్ధసారథి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి పేదవారికి ఇల్లు ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రణాళికాబద్ధంగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిబద్ధతతో పనిచేయాలన్నారు.

గతంలో తాము ఇచ్చిన వంద రోజుల ఇళ్ల నిర్మాణ స్కీం టార్గెట్ ఎందుకు పూర్తి చేయలేకపోయారని అధికారులను నిలదీశారు. నిర్దేశించిన సమయానికి ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే తగిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. జిల్లాలో ఎన్ని ఇళ్ళు నిర్మించారు, ఇంకా ఎన్ని నిర్మించవలసి ఉందని మంత్రి ప్రశ్నించగా సమగ్ర వివరాలు అధికారుల దగ్గర లేకపోడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు ప్రభుత్వం ఇచ్చిన పథకాలను లబ్ధిదారులకు సకాలంలో అందజేయకపోతే అంతిమంగా లబ్ధిదారుడు నష్టపోతాడని ఇచ్చిన టార్గెట్ నిర్ణీత సమయంలో పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నగదు సకాలంలో అందించాలని, సరైన సమయంలో సొమ్ము అందకపోతే ఇళ్ళు నిర్మించే లబ్ధిదారుడు నష్టపోతాడని ఏ ఒక్క లబ్ధిదారుడు నష్టపోకుండా చూసే బాధ్యత మీదేనన్నారు. జిల్లా గృహనిర్మాణ ప్రాజెక్ట్ డైరెక్టర్, అసిస్టెంట్ ఇంజినీర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు.





# పేదల కడుపు నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

◆టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ స్పష్టీకరణ

◆ఈ వారం అన్నక్యాంటిన్ దాత మురారి ఉప సర్పంచ్ జాస్తి వసంత్

జగ్గంపేట (చైతన్యరథం): పేదల కడుపు నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌కు ఈ వారం గండేపల్లి మండలం మురారి గ్రామ ఉపసర్పంచ్, టీడీపీ యువనేత జాస్తి వసంత ఆర్థిక సహాయంతో ఉచిత అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై పేదలకు భోజనం వడ్డించి కూటమి ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా జాస్తి వసంత్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ నేతృత్వంలో దాతల సహకారంతో ఉచిత అన్న క్యాంటీన్ రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చొరవ తీసుకుని జగ్గంపేట సెంటర్ అనేక ప్రాంతాల నుంచి ప్రజలు వస్తున్నారని వారికి అన్న క్యాంటీన్ ద్వారా భోజనం అందించాలని వసంత్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, సర్పంచ్ అడబాల రామాంజనేయులు, రేఖ పులి రాజు, సర్వసిద్ధి లక్ష్మణరావు, చింతమనేని చంటిబాబు, కానుకొలన సతీష్, దాపర్తి సీతారామయ్య, ఉండవల్లి అఖిల్, యల్లమిల్లి సీఎం, చీకట్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.





రంపచోడవరం క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్



# నిబంధనలు పాటించని 18 ఇసుక పడవలు సీజ్

◆క్రిమినల్ కేసులు నమోదుకు చర్యలు

◆జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమహేంద్రవరం ధోబి ఘాట్ వద్ద 8 పడవలు, కొవ్వూరు వైపు ఏలినమ్మ ఘాట్ వద్ద 10 పడవల ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సీజ్ చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలిపారు. రైలు కం రోడ్డు, గ్రామన్ బ్రిడ్జి సమీపంలో ఇసుకను తీయరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ.. కొందరు బోట్స్‌మెన్ సొసైటీ వారు వారికి కేటాయించిన ప్రదేశాల్లో ఎక్కువగా నీరు ఉందని సాకు చెబుతు.. నిబంధనలకు విరుద్ధంగా రోడ్ కం రైలు బ్రిడ్జి, గ్రామన్ బ్రిడ్జి సమీపంలో అక్రమంగా ఇసుక తీసి తరలిస్తున్న 18 పడవలను సీజన్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న బోట్స్ మెన్ సొసైటీ సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు జేసీ పేర్కొన్నారు.

# గర్భిణులకు ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష వైద్య పరీక్షలు

◆భోజనాలు ఏర్పాటు చేసిన ఆస్పత్రి ఎఫ్.ఎన్.ఓ. నీలిమ

శంఖవరం (చైతన్యరథం): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ప్రతీ నెలా 9 వ తేదీన పరీక్షలను చేస్తున్న క్రమంలో వైద్యం కోసం 24 మంది గర్భిణీలు ఆశ కార్యకర్తల సహాయంతో ఆస్పత్రికి వచ్చారు. ఆస్పత్రి ప్రధాన వైద్యులు ఆర్.వి.వి. సత్యనారాయణ పర్యవేక్షణలో ఆస్పత్రి ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్ ఈ వైద్య పరీక్షలను నిర్వహించారు. వీరికి అన్ని రకాల రక్త, బీపీ, బరువు తనిఖీ, షుగర్ లెవెల్ పరీక్షలు, జనరల్ స్క్రీనింగ్ వంటి పరీక్షలను చేసారు. వీరిలో 11 మందిని హైరిస్క్ ఉన్న గర్భిణీలుగా గుర్తించారు. అవసరమైన వారికి ఐరన్ సుక్రోస్ ఇంజెక్షన్ల సెలైన్లను పెట్టారు. గర్భిణీలు వారి గర్భస్థ శిశువుల సంరక్షణ కోసం తీసుకోవలసిన తగు ఆరోగ్య, ఆహార వినియోగ జాగ్రతలు, పాటించాల్సిన నియమాలను వివరించారు. ప్రతీ రోజూ ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తల సూచనలను పాటించాలని, వారి సలహా, సాంకేతిక సహాయాన్ని తీసుకోవాలని వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్ సూచించారు.

ప్రసవం సమయం ఆసన్నమైన వెంటనే సుఖ ప్రసవం కోసం సంబంధిత ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తల ప్రత్యక్ష సహాయంతో ప్రభుత్వ ఆస్పత్రిలో చేరాలని రాజీవ్ కుమార్ తెలిపారు. ఇంటిలోని పోషకాహారం తోపాటు అంగన్వాడీ కేంద్రాల్లోనూ అందించే పౌష్టికాహారం భుజించాలని, గర్భిణీ స్త్రీలు అందరికీ ప్రసవానికి ముందు, ప్రసవం అనంతర కాలంలోనూ కూడా సమగ్రమైన, నాణ్యమైన వైద్య సంరక్షణను అందించడం ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ యోజన పథకం లక్ష్యమని ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్ వివిరించారు. శంఖవరం గ్రామానికి చెందిన గుణపర్తి అపురూప్, తాతాజీ గత ఆగస్టు నెల నుండి ప్రతి నెల క్రమం తప్పకుండా దాతల సహకారంతో వైద్య పరీక్షలకు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దానిలో భాగంగా గర్భిణీలు అందరికీ ఆస్పత్రి ఎఫ్.ఎన్.ఓ. నీలిమ రూ. 5,000 లను వెచ్చించి భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పలువురు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ. మేరిమణి, పిహెచ్ఎన్. మేరి, హెచ్.వి. వెంకటలక్ష్మి, ఎఎన్ఎంలు, గ్లోరీ, బ్లాండినా, కళ, ఎమ్.ఎల్.హెచ్.పిలు, అందరు ఆశ కార్యకర్తలూ, అంగన్వాడీ కార్యకర్తలు,కొంగు రమేష్, గోల్తి చంటిబ్బాయి (జాన్) తదితరులు పాల్గొన్నారు.



# చక్కగా చదువుకోవాలి

## విద్యార్థులకు ఎమ్మెల్యే తాతయ్య పిలుపు



జగ్గయ్యపేట, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అన్ని సదుపాయాలను, దాతలు ఇచ్చిన సహాయాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పిలుపునిచ్చారు. సోమవారం పెనుగంచిప్రోలు కేవీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లేపల్లి సుధానంద్ ఏర్పాటు చేసిన 10వ తరగతి భౌతిక రసాయన శాస్త్ర అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె జలజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లేపల్లి సుధీర్ బాబు, జిల్లేపల్లి సుదానంద్ సహకారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ మాట్లాడుతూ బాల్య దశ లోనే చదువు పట్ల ఆసక్తి ఉండాలన్నారు. డాక్టర్ చదువుకోవాలంటే నీట్ ఎగ్జాం లో ఫిజికల్ సైన్స్ పాత్ర ఎక్కువ అని తెలిపారు. ఈ కార్యక్రమమునకు గెస్ట్ స్పీకర్ శ్రీనివాసరావును ఎమ్మెల్యే అభినందించారు. సుధీర్ బాబు మాట్లాడుతూ చదువుతోపాటు క్రమశిక్షణపై కూడా దృష్టి సారించాలని చెప్పారు. మెటీరియల్ తయారుచేసిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు ఎం శ్రీనివాసరావును ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. సోదరుడు సుకుమార్ పై, తల్లిదండ్రులు కీర్తిశేషులు ఏసురత్నం, నాగరత్నమ్మ సుధీర్ బాబు,సుదానంద్ లకు ఉన్న అభిమానాన్ని ప్రశంసించారు. ముక్కా సత్యనారాయణ నిర్వాహకులుగా వ్యవహరించారు. పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు జామా మోహన్ రావు, సొంగా ప్రసాద్ లు మిద్దె శ్రీనివాసరావును సత్కరించారు. పదో తరగతి విద్యార్థులు 84 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కే జలజ, సుధీర్ బాబు, సుధాకర్, ఎస్ఐ అర్జున్, నూతలపాటి కృష్ణ ,పచ్చల సునీల్ కుమార్ వేగినేటి రమణ, రాము మాస్టారు తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించండి

## ◆ఎమ్మెల్యే తాతయ్యను కోరిన కాపు నేతలు

జగ్గయ్యపేట (చైతన్యరథం): నియోజకవర్గ కేంద్రం, జగ్గయ్యపేట పట్టణంలోని మున్సిపల్ స్థలంలో కాపు కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం స్థలం మంజూరు చేయాలని శాసనసభ్యుడు రాజగోపాల్ తాతయ్యను వంగవీటి మోహన రంగా సేవాసమితి సభ్యులు కోరారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు కమ్యూనిటీ సభ్యులు చిరకాల కోరిక భవన నిర్మాణం జరిగితే ఇతర కులస్తులకు కూడా ఉపయోగపడే విధంగా దీన్ని తీర్చిదిద్దుతామని కాపు సంఘం సభ్యులు వెల్లడించారు. పసుపులేటి శ్రీను, మనోహర్ వట్టెం చిలుకూరు హరి,గోవిందు. మణికంఠ,ఈమని కిషోర్. ఎర్రంశెట్టి ఆంజనేయులు. గోపి. చిలుకూరు శివ ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.



# మంత్రి నారాయణను కలిసిన ఎమ్మెల్యే యరపతినేని

## ◆అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని వినతి

గురజాల (చైతన్యరథం): నియోజకవర్గంలోని పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల మున్సిపాలిటీల అభివృద్ధి నిమిత్తం డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో మంత్రి ప్రొంగూరు నారాయణను మర్యాదపూర్వకంగా కలిసి, గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల, మున్సిపాలిటీలలో రోడ్స్, డ్రైన్స్, సెంట్రల్ లైటింగ్ డివైడర్స్, పార్కులు, డ్రింకింగ్ వాటర్ సప్లై, పిడుగురాళ్లలో నిర్మాణంలో ఉన్న మున్సిపల్ బిల్డింగ్ నిర్మాణానికి పెండింగ్ నిధులు, అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని కోరారు.

# సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం



చిలకలూరిపేట, (చైతన్యరథం): అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని అందించి అభాగ్యుల జీవితాల్లో కాంతిరేఖగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబుదేనని, మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రుల్లో చికిత్స కోసం సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న 19 మంది లబ్ధిదారులకు రూ.14.20 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. స్థానికంగా తన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి వారందరికీ మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఈ సాయంతో బాధిత కుటుంబాలకు సాంత్వన చేకూరుతుందని పేర్కొన్నారు. అయిదేళ్ల వైకాపా పాలనలో ఇచ్చిన చెక్కులు కూడా చెల్లుతాయో చెల్లవో అన్న దుస్థితి నుంచి అడిగిన వెంటనే ఆపన్నహస్తం అందేలా చర్యలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారాయన. ఈ కార్యక్రమంలో జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయి బాబు తదితరులున్నారు.

# కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు

## ◆టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్



ఉయ్యూరు, (చైతన్యరథం): రాజకీయంగా నైనా, వ్యాపారంలోనైనా సరే నియమ నిబద్ధతతో, కృషి పట్టుదలతో కష్టపడి పనిచేస్తే ప్రతిఫలం తనంతట అదే వస్తుందని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. నూతనంగా ఆంధ్రప్రదేశ్ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన వీరంకి వెంకట గురుమూర్తి ఆర్పీని కలిశారు. ఈ సందర్భంగా సన్మానించి మాట్లాడుతూ గురుమూర్తి గత 25 సంవత్సరాలుగా తనతోపాటు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ద్వారా ఎన్నో ఉద్యమాల్లో, పోరాటాల్లో పాల్గొన్నాడని, పట్టుదలతో పని చేసి ఆంధ్రప్రదేశ్ గౌడ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన గురుమూర్తికి అభినందనలు తెలియజేస్తున్నానని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సగర సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజమతుల్లా, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులు పాటి ఫణి, కౌన్సిలర్ పల్యాల శ్రీను, జనసేన నేత గిరిడి వెంకటేష్, వల్లూరి కిరణ్, పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు కదలి గోపాలరావు, బొడ్డపాడు సర్పంచ్ శంకర్, బూరెల నరేష్, జగరోతు లక్ష్మణ, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.



# సమాఖ్య అధ్యక్షురాలికి అభినందన

నందిగామ, (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలుగా ఎన్నికైన కందుల కల్పన ఆత్మీయ అభినందన సభ సోమవారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యపాల్గొన్నారు. ఎన్నికైన సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# సైనిక సంక్షేమ నిధి ప్రారంభం

నందిగామ (చైతన్యరథం): పట్టణ కాకాని నగర్ లోని ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో ముందుగా తమ వంతు విరాళం ఇచ్చి సైనిక ఈరోజు సైనిక సంక్షేమం కోసం తన వంతు సహాయంగా విరాళం ఇచ్చి సైనిక సంక్షేమ నిధిని ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు మాజీ సైనికులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెయింట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభం

## ◆కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కన్నా, చదలవాడ

ముప్పాళ్ళ, (చైతన్యరథం): మండలం లోని మాదల గ్రామం మెయిన్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి పెయింట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ని సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట శాసన సభ్యులుచదలవాడ అరవింద్ బాబు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా , నియోజకవర్గ మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించాలి

**- రెవిన్యూ సదస్సుల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**



గిద్దలూరు, (చైతన్యరథం): రైతుల సమస్యల పరిష్కారానికే "మీ భూమి - మీ హక్కు" రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కంభం మండలం, లక్ష్మీకోట గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రైతాంగం అనేక ఇబ్బందులకు గురైందన్నారు. మోటార్లకు మీటర్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి రైతు వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి రైతులను నయవంచన చేసిందన్నారు. నాడు ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీల్లో భాగంగా సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారన్నారు. మోటార్లకు మీటర్లు బిగించే ప్రక్రియకు స్వస్తి చెప్పామన్నారు. ఎన్డీయే రైతుల సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వమన్నారు. గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రైతు తమ సమస్యను అర్జీ రూపంలో తెలియచేస్తే, వాటిని నిర్దిష్ట సమయంలో అధికారులు పరిష్కారం చేస్తారన్నారు. రైతులు ఇచ్చిన అర్జీలను తీసుకొని వాటిని త్వరితగతిన పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు మండల తహసీల్దార్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండూరివారిపాలెంలో.. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- టీడీపీ ఇంచార్జి ఎరిక్షన్ బాబు**



త్రిపురాంతకం, (చైతన్యరథం): మండలంలోని ఎండూరివారి పాలెంలో గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని రైతులకు గారు భరోసా అందించారు.. కార్యక్రమంలో మండల అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జెడ్పీ అతిధి గృహాలను పరిశీలించిన ఎమ్మెల్యే గురజాల



చిత్తూరు (చైతన్యరథం): చిత్తూరు జెడ్పీ కార్యాలయం ఎదురుగావున్న జిల్లా పరిషత్ అతిథి గృహాలను సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పరిశీలించారు. జగన్ జమానాలో అతిథి గృహాల అతీగతీ పట్టించుకోవకపోవడంతో దాదాపు శిథిలావస్థకు చేరాయి. జెడ్పీ అధికారులతో కలిసి సోమవారం సాయంత్రం పరిశీలించిన ఎమ్మెల్యే జగన్.. వాటిని మళ్లీ ఎలా వినియోగంలోకి తేవాలన్న అంశంపై జిల్లా పరిషత్ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. పాత భవనాలను రెనోవేషన్ చేస్తే సరిపోతుందా? లేక పూర్తిగా తొలగించి కొత్త భవనాలు నిర్మించాలా? అనే అంశంపై చర్చించారు. జిల్లా కేంద్రంలో జెడ్పీ అతిథి గృహాల అవసరం ఉంటుందని, వాటిని వినియోగంలోకి తెచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, డీఈలు ప్రసాద్ నాయుడు, నవీన్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

# వంద ఆదర్శ స్మారక క్షేత్రాల గుర్తింపు

**- ప్రతిపాదనల పరిశీలన నిరంతర ప్రక్రియ**

**- ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నకు కేంద్రమంత్రి షెకావత్ సమాధానం**



నెల్లూరు (చైతన్యరథం): వన్ఎమ్ ప్రోగ్రామ్‌లో భాగంగా పర్యాటక సౌకర్యాల పెంపుదలకు 100 ఆదర్శ స్మారక ప్రాంతాలను గుర్తించినట్లు కేంద్రమంత్రి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వెల్లడించారు. రాష్ట్రంలో అడాప్ట్ ఏ హెరిటేజ్ 2.0 పథకం కింద ఎంపికైన స్మారక చిహ్నాలు, స్థలాల వివరాలు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. సోమవారం లోక్‌సభలో ఈ మేరకు అడాప్షన్ ఆఫ్ హెరిటేజ్ పథకంపై ఆయన పలు ప్రశ్నలు వేశారు. పథకం ప్రారంభమైనప్పటి నుండి దేశవ్యాప్తంగా, ప్రత్యేకించి, ఆంధ్రప్రదేశ్‌లోని స్మారక చిహ్నాలు, స్థలాల వివరాలపై ఆరా తీశారు. రాష్ట్రాల వారీగా, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వారసత్వ పథకం కింద 'ఆసక్తి వ్యక్తీకరణ' పొందిన వాటి వివరాలు కోరారు. అలాగే రాష్ట్రంలో ఆదర్శ స్మారక్ పథకం కింద ఉన్న స్మారక చిహ్నాల జాబితాను పొడిగించే ఆలోచన ఉందా అని ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. అడాప్ట్ ఏఏహెచ్ 2.0 కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో ఏ రక్షిత స్మారక చిహ్నాన్ని ఎంపికచేయలేదని సమాధానమిచ్చారు. ఐతే ఏఏహెచ్ ద్వారా పర్యాటకుల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని సరైన వసతులు కల్పించేలా అభివృద్ధి చేస్తారన్నారు. సందర్శకులకు స్నేహపూర్వక వాతావరణం అందించేలా, రక్షిత స్మారక చిహ్నాల వద్ద వివిధ సౌకర్యాలను అభివృద్ధి చేస్తారన్నారు. ఒకవేళ ఏదైనా స్మారక చిహ్నాలు, లేదా ప్రాంతాలను ఈ పథకం కింద ఎంపిక చేయాలంటే సంబంధిత రాష్ట్రాలు లేదా సంస్థలు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుందన్నారు. స్మారక చిహ్నాల రక్షణ ప్రతిపాదనలను పరిశీలించడం అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రస్తుతానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలాంటి ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేయలేదన్నారు.

# దర్శిలో తొలిసారిగా టెక్నాలజీ డ్రోన్

**సీఎం స్ఫూర్తితో ముందుకొచ్చిన ఎన్నారై టీవీఆర్: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



దర్శి (చైతన్యరథం): ఏపీలోనే తొలిసారిగా దర్శి నియోజకవర్గంలో నేరాల కట్టడికి డ్రోన్‌ను వాడడం శుభపరిణామమని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభిప్రాయపడ్డారు. మండల కేంద్రమైన ముండ్లమూరు లో పోలీస్ శాఖ చేపట్టిన డ్రోన్ షోను సోమవారం డాక్టర్ లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గం రాజంపల్లికి చెందిన ఎన్నారై తాని కొండ వెంకటరావు ఉదాత్తంగా డ్రోన్‌ను పోలీస్ శాఖకు బహుకరించడం అభినందనీయమన్నారు. ఎన్నారైలు ఇలా మంచి కార్యక్రమాలకు ముందుకు రావడం పాలకులపై ఉన్న నమ్మకమేనన్నారు. మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇటీవల విజయవాడలో డ్రోన్ షోను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. డ్రోన్ల వల్ల ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అటు వ్యవసాయానికి ఇటు సమాజంలో జరిగే నేరాల అదుపునకు బహుళ ప్రయోజనాలతో డ్రోన్లను వినియోగించుకునే విధంగా ఒక వర్క్ షాప్‌ను నిర్వహించి తద్వారా డ్రోన్లను ఆంధ్ర రాష్ట్రంలో పోలీస్ శాఖకు ఉపయోగించాలని చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో ఎన్నారై తానికొండ వెంకట్రావు ముందుకు వచ్చి మన దర్శి ప్రాంతానికి ఒక డ్రోన్‌ను బహుకరించారన్నారు. ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు ఎన్నారైలు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ డ్రోన్ ద్వారా ట్రాఫిక్ నియంత్రణ, నియోజకవర్గంలో నేరాలు, అల్లర్లు, దౌర్జన్యాలను కట్టడి చేయడంతో పాటు మొత్తం నియోజకవర్గంలోని ఒక నిఘా నేత్రంగా డ్రోన్ ఉపయోగపడుతుందన్నారు. తొలిసారి దర్శి నియోజకవర్గంలో ఈ డ్రోన్ సేవలో వినియోగించుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇదే విధంగా నియోజకవర్గంలో కూడా పల్లె పల్లెకు పోలీస్ శాఖ త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి నేరాలు జరగకుండా ప్రజలు ప్రశాంతంగా స్వేచ్ఛగా జీవించేందుకు మన ప్రభుత్వం తీసుకునే కార్యక్రమాల్లో భాగంగా దర్శిలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు, పోలీసులు, ప్రజలు స్నేహపూర్వకంగా నేరాలు లేకుండా అభివృద్ధి వైపు పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పిలుపునిచ్చారు. పుట్టిన ప్రాంతానికి మేలు చేయాలన్న సదుద్దేశ్యంతో ఎన్నారైలు ఇలాంటి మంచి కార్యక్రమాలకు చేయూతనివ్వడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామాలు పట్టణాలు విద్య వైద్యం మౌలిక సదుపాయాలు ఇలా అభివృద్ధి వైపు మన కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మన ప్రభుత్వాన్ని ఆదరించాలని అభివృద్ధికి సహకరించాలని డాక్టర్ లక్ష్మీ కోరారు.

# నుడా సర్వతోముఖాభివృద్ధికి కృషి

**నుడా చైర్మన్‌గా కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి 15న ప్రమాణస్వీకారం**

- కార్యకర్తలందరూ నా కుటుంబ సభ్యులే.. తప్పకుండా రావాలి..
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే బాలయ్య బాబుల ఆశీస్సులతో రెండోసారి కూడా నాకీ పదవి
- మంత్రి నారాయణ సాయంతో నుడాలోని గ్రామాల అభివృద్ధి
- వైసీపీ అరాచక పాలనలో నన్ను నమ్మి నా వెంట నడిచిన వారికి అండగా ఉంటా
- వైసీపీ అరాచకం మొదలైన తొలి రోజే.. టీడీపీ అధికారంలోకి వస్తుందని నమ్మాను
- అందుకే పోరాటాలు చేశాను..



నెల్లూరు (చైతన్యరథం): మంత్రి నారాయణ సహకారంతో పదవికి వన్నె తెచ్చేలా పనిచేస్తానని కొత్తగా నియమితులైన నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఈ నెల 15వ తేదీన ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. తన కుటుంబ సభ్యుల్లాగా భావించే ప్రతి ఒక్క కార్యకర్త తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నెల్లూరులోని ఎన్టీయార్ భవన్‌లో టీడీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలతో ఆయన సోమవారం సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా కోటంరెడ్డి గత ఐదేళ్ల అరాచక పాలన గురించి.. కార్యకర్తల అందించిన తోడ్పాటు, సీఎం చంద్రబాబు, బాలకృష్ణ ఇచ్చిన సహకారం గురించి వివరించారు. సీఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ ఆశీస్సులతో రెండో సారి నుడా చైర్మన్ పదవి దక్కిందన్నారు. మంత్రి నారాయణ నాయకత్వంలో నుడా పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.. వైసీపీ అరాచక పాలన సమయంలో తనకు కార్యకర్తలు ఎంతో అండగా ఉన్నారన్నారు. అక్రమ కేసులు బనాయించి తనను ఇబ్బంది పెట్టినా, తానెక్కడా వెనకడుగు వెయ్యలేదన్నారు. కోటంరెడ్డి కష్టపడి పనిచేస్తున్నారంటూ.. సాక్షాత్తు చంద్రబాబునాయుడే.. బాలకృష్ణకు చెప్పడం తన జీవితంలో మరిచిపోలేని సంఘటన అన్నారు. వైసీపీ ఐదేళ్ల కాలంలో కార్యకర్తలను కాపాడుకోవడం వల్లే పార్టీ తనను గుర్తించిందని పార్టీ కోసం, కార్యకర్తలకు కోసం ఎంతదూరమైనా పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఎఈ కార్యక్రమంలో క్లస్టర్స్, డివిజన్ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి

- అధికారులకు మంత్రి మండిపల్లి ఆదేశం
- ప్రజా దర్బార్‌లో వినతులను నిర్లక్ష్యం చేయొద్దు
- అర్హులందరికీ జాబ్ కార్డులు ఇవ్వాలి
- వచ్చే నెలలో అర్హులందరికీ కొత్త ఇళ్ళు
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి (చైతన్యరథం): అధికారులు ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రామాపురం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ఎక్కడా లేనివిధంగా అన్నమయ్య జిల్లాలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు.

మన జిల్లాలో మంచి అనుభవం గల అధికారులు పనిచేస్తున్నారని వీఆర్వో నుంచి ఆర్డీవో వరకు సమన్వయంతో భూ సమస్యలు పరిష్కరించినట్లయితే పేదలకు న్యాయం చేయవచ్చునన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించి పేదలకు న్యాయం చేయాలని నిర్ణయించారన్నారు. అధికారులందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని భూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలలో జిల్లాలో ఎవరు కూడా భూ సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రతి మండలంలో నెలకు ఒకసారి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

గత ప్రభుత్వంలో అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకునేవారని అలా కాకుండా అధికారులు బాధితుల సమస్యలు లోపల పరిష్కరిస్తామో వారికి ఖచ్చితమైన ఎండార్స్మెంట్ ఇచ్చి సమస్య పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖకు అధిక ప్రాధాన్యత ఉందని ఏ పని చేయాలనన్నా రెవెన్యూ శాఖపై ఆధారపడాల్సి వస్తుందన్నారు. రెవిన్యూశాఖలో వీఆర్వో నుంచి ఆర్డీవో వరకు బాగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. రాయచోటి నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితుల వల్ల నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని ఇప్పటినుంచే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రామాలకు వెళ్లి నీటి సమస్యను గుర్తించి అక్కడ ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతో మంది పేదలు లబ్ది పొందుతున్నారని ఈ పథకంలో ఎలాంటి అవినీతి జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. కొంతమంది నకిలీ జాబ్ కార్డులు సృష్టించి పేదలకు అన్యాయం చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి వారిని ఎట్టి పరిస్థితులలో సహించేది లేదని హెచ్చరించారు.

ఇక నుంచి ప్రతి మండలంలో నెలకు ఒకసారి ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసిల్దార్ రామాంజనేయులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల భూపరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

**- మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



మార్కాపురం, (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా సుమారు 80 వేల మంది పేద బలహీన వర్గాలవారికి చెందిన భూములు గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో కబ్జాలకు గురయ్యిందని కూటమి ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టంతో వైసీపీ పాలనలో దగా పడిన వారికి న్యాయం జరుగుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. తుర్లపాడు మండలంలోని చెన్నారెడ్డిపల్లె పంచాయతీలోని సచివాలయ ఆవరణలో తహసిల్దార్ విజయ భాస్కరరావు అధ్యక్షతన, కొనకనమిట్ల మండలంలోని బసవాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సుల్లో మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందులనారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

అనంతరం సదస్సులలో మార్కాపురం శాసనసభ్యులు కందులనారాయణరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనను గాలికి వదిలేసి ప్రజల మనోభావాలు దెబ్బతీసి భూకబ్జాలు, కక్షలు, దౌర్జన్యాలు, ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియాలతో రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చి, సంక్షేమం పేరిట రాష్ట్రాన్ని దివాలా తీయించాడన్నారు.

వైసీపీ హయాంలో పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేశామని శిలాఫలకాలు వేసుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ కూటమి ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రజల హామీ ఇచ్చారు. భూ కబ్జాదారుల గుండెల్లో కూటమి ప్రభుత్వం గునపం దించుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి,, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, పేద బలహీన వర్గాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కోసం అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్దిదారులు దరఖాస్తుచేసుకోవాలన్నారు.

ఏ అధికారైనా అవకతవకలకు పాల్పడితే ఇంటికి పోక తప్పదని హెచ్చరించారు. విధి నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండి పేదల భూములను వారి సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, ఆయా గ్రామాల టీడీపీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాలొన్నారు.

# త్వరలో యానాది కార్పొరేషన్ ఏర్పాటు

- గిరిజన ప్రాంతాలలో ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు మౌలిక సదుపాయాల కల్పన
- గిరిజనులకు పక్కా గృహాలపై సీఎం చంద్రబాబు నాయుడు హామీ
- మీకు అండగా నేనుంటా
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడి



నెల్లూరు (చైతన్యరథం): అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు నుంచి సీఎం చంద్రబాబు నాయుడు వరకు గిరిజన సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తోందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేసి గిరిజనులకు ఆర్థిక చేయూతనిచ్చి వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. సామాజికంగా వెనుకబడి ఉన్న గిరిజన బిడ్డలకు నాణ్యమైన విద్యనందించేందుకు కోవూరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో గురుకుల పాఠశాల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అర్హులైన గిరిజనులకు ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించి యిస్తుందన్న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుర్తు చేశారు. ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా గిరిజన కాలనీలలో సురక్షిత తాగు నీరు, సిమెంట్ రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. గిరిజన సమస్యలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలియ చేశారు. చాలా మంది గిరిజనులకు ఆధార్ కార్డులు లేకపోవడం మరికొందరి ఆధార్ కార్డులో తప్పులు నమోదు కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నారన్నారు. ఇప్పటికే ఇందుకూరు పేటలో ఆధార్ కార్డుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ ద్వారా 600 కు పైగా ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికేట్లు అందచేశామన్నారు. ఆధార్ కార్డులు లేని కారణంగా గిరిజనులు పలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలంలో నిర్వహించే ప్రత్యేక ఆధార్ డ్రైవ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గిరిజన సమస్యల పట్ల స్థానిక టీడీపీ నాయకులు చొరవ చూపాలన్నారు. మండలాధ్యక్షురాలి స్థాయికి ఎదిగిన కోవూరు మాజీ ఎంపీపీ యాకసిరి రమణమ్మను ఆదర్శంగా తీసుకొని గిరిజనులు రాజకీయ చైతన్యం పొందాలన్నారు. అనంతరం స్థానిక గిరిజనులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్డీ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బషీర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, టీడీపీ మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, విడవలూరు మండల నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, ఆవుల వాసు, సుధీర్, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# సుహృద్భావం కలిగించే వనభోజన ఉత్సవాలు

**- పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్**





పూతలపట్టు, (చైతన్యరథం): నియోజకవర్గంలోని బంగారుపాళ్యం మండలం, చీకూరుపల్లె గ్రామంలోని సిద్ధేశ్వర స్వామి ఆలయంలో వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్యతిథిగా హాజరయ్యారు. వనభోజన మహోత్సవానికి హాజరైన ఆయనకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ సిద్దేశ్వర స్వామిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. వనభోజన మహోత్సవం భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వనభోజన వంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర వహిస్తాయన్నారు. ధార్మిక కార్యక్రమాలు, సమాజానికి సేవ చేసే ప్రయత్నాలు చేయాలని, అందరం కలిసి ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఈ విధమైన వేడుకలు జరుగడం ఆనందదాయకమని పూతలపట్టు శాసన సభ్యులు మురళీమోహన్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, క్లస్టర్ ఇంఛార్జ్ ఎస్.పి.ధరణీ నాయుడు,మండల నాయకులు సూరి, రమేష్, హరిబాబు, మండల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం

- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎస్ సవిత స్పష్టీకరణ
- చిన్నచెప్పల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మంత్రి
- ఐదేళ్లలో కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదు
- జగన్‌పై మంత్రి సవిత ఫైర్

కడప/కమలాపురం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. కమలాపురం నియోజకవర్గం చిన్న చెప్పల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎమ్మెల్యే పుత్త చైతన్య కృష్ణారెడ్డితో కలిసి మంత్రి సవిత పాల్గొన్నారు. ముందుగా సదస్సులో ఏర్పాటు చేసిన రెవెన్యూ, అటవీ, దేవాదాయ శాఖ రికార్డులను మంత్రి పరిశీలించారు. అనంతరం ఆమె సదస్సునుద్దేశించి ప్రసంగించారు. 5 నెలల కిందట ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ.3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచామన్నారు. మహిళలకు 3 గ్యాస్ సిలిండర్ల ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఉచితంగా ఇసుక ఇస్తున్నామన్నారు. అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. మెగా డీఎస్సీ ఫైలుపై సీఎం చంద్రబాబు తొలి సంతకం చేసి, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత వైసీపీ పాలనలో భూ అక్రమాలు, కబ్జాలపై బాధితుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పని చేస్తున్నామన్నారు.

**నేనూ రాయలసీమ బిడ్డనే..**

తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విమర్శించడం సరికాదని, 5 ఏళ్లలో మీరేం చేశారు... ఈ 5 నెలల కాలంలో మా ప్రభుత్వం ఏం చేసిందో దమ్ముంటే చర్చకు రావాలని మంత్రి సవిత సవాల్ చేశారు. తానూ రాయలసీమ బిడ్డనే అని, జగన్ 5 ఏళ్లలో చేసిందేమీ లేదని అన్నారు. అప్పట్లో తనకున్న 33 మంది ఎంపీలను ఢిల్లీకి 333 సార్లు పంపించి, బాబాయ్ గొడ్డలి పోటు హత్య కేసు, ఇతర కేసుల నుంచి బయట పడడానికి కాలం గడిపేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 5 ఏళ్లలో ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని జగన్ పై మంత్రి సవిత దుయ్యబట్టారు. అనంతరం మంత్రి సవిత అర్జీలు దారులు నుంచి వినతులు స్వీకరించారు. 45 రోజుల్లో రెవెన్యూ సమస్యలకు పరిష్కారాలు చూపుతామన్నారు. గత వైసీపీ పాలనలో ఇటువంటి రెవెన్యూ సదస్సులు ఎప్పుడయినా నిర్వహించారా..? అని మంత్రి సవిత ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టీకరణ
- రైతులకు సబ్సిడీపై పంట కోత యంత్రాల పంపిణీ



రాప్తాడు (చైతన్యరథం): రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు సబ్సిడీతో పంట కోత యంత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ, వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం కింద ఈ యంత్రాలను అందజేశామన్నారు. ఒక యంత్రం విలువ 5లక్షల 70వేలు కాగా.. ప్రభుత్వం 2లక్షల సబ్సిడీ ఇచ్చిందని, మిగిలిన 3లక్షల 70వేల రూపాయలు రైతు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇలాంటి యంత్ర పరికరాలు అందించిన దాఖలాలు లేవన్నారు. అక్కడక్కడ వైసీపీ నాయకులు తీసుకుని.. మొత్తం రైతులందరికీ న్యాయం చేసినట్టు గొప్పలు చెప్పుకున్నారన్నారు.

2014-19 మధ్య కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఎంతో మంది రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు, గొర్రెల యూనిట్లు ఇలా చాలా మంజూరు చేశామన్నారు. ఇప్పుడు పాడి రైతులకు గోకులం షెడ్లు కూడా నిర్మిస్తున్నామన్నారు. ప్రస్తుతం కూలీల కొరత ఉన్న నేపథ్యంలో ఈ యంత్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. మొత్తం ఆరుగురు రైతులకు ఈ యంత్రాలను ఎమ్మెల్యే సునీత అందజేశారు. 12లక్షల రూపాయల వరకు ప్రభుత్వ సబ్సిడీని రైతులు పొందారు. యంత్రాలు పొందిన రైతులు ఎమ్మెల్యే సునీతకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# గర్భిణులకు ఉచిత భోజనం సరఫరా

శింగనమల (చైతన్యరథం): బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సోమవారం తనిఖీ చేశారు. ప్రతి నెల 9వ తేదీన ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకం కింద గర్భిణీలకు అందించే భోజన పథకాన్ని గత ప్రభుత్వం నిలిపివేయడంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే స్వచ్ఛందంగా పసుపుల బ్రదర్స్ సహకారంతో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ బుక్కరాయసముద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల 9వ తేదీన గర్భిణీలకు భోజన వసతిని తిరిగి ప్రారంభించారు. గర్భిణీలకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఆసుపత్రిలో కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని సిబ్బంది కోరగా ఆస్పత్రిలోని ఖాళీ స్థలాలను పరిశీలించి కమిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు వైద్యసేవలు అందించే విషయంలో చాలా ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి అనంతపురం జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేసి, ఖరీదైన వైద్య సేవలు ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. రోగులకు వైద్యం అందించే విషయంలో ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదని ఆసుపత్రిలోని వైద్యులను,అధికారులను కోరారు.

# కాంగ్రెస్ నుండి 30 కుటుంబాలు టీడీపీలో చేరిక



మడకశిర (చైతన్యరథం): కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరాయి. మడకశిర పట్టణంలోని 7వ వార్డు మాజీ కౌన్సిలర్ నారాయణప్పతోపాటు 30 కుటుంబాలు ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సమన్వయంతో పనిచేయాలని అందరికీ సముచిత ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని వారికి సూచించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులంతా గెలవాలి

- టీడీపీ సీనియర్ నేత మంచూరు సూర్యనారాయణరెడ్డి పిలుపు



బద్వేల్ (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 14వ తేదీన జరగనున్న సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులంతా గెలిచి తీరాలని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణరెడ్డి అన్నారు. బద్వేల్ పట్టణంలోని మంచూరు నివాసంలో ఎన్నికలకు సంబంధించి ఆదివారం, సోమవారం అట్లూరు మండలం, బద్వేల్ మండల నాయకులతో ఆయన సమావేశమై ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు. సాగునీటి సంఘాల్లో సభ్యులుగా ఎవరు పోటీ చేయాలి, అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎవరిని ఎన్నుకోవాలనే విషయమై కార్యకర్తలు, నాయకులతో చర్చించారు. ముఖ్యంగా కూటమి శ్రేణుల భాగస్వామ్యం ఉండేలా సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. సమయం తక్కువగా ఉన్నందున అందరూ కలిసికట్టుగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని సూచించారు. ఎన్నికల్లో రైతుల సంక్షేమం కోసం పాటుపడే వారిని గెలిపించుకోవాలని కోరారు. ఆ దిశగా శ్రేణులంతా పార్టీ నిర్ణయం మాజీ శాసనసభ్యులు విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి, ఆదేశాల మేరకు ముందుకు సాగాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి కోరారు.